# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా


RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 133 | సోమవారం 12-05 -2025 | పేజీలు : 12 | వెల - 3

## కూటమిలో నామినేటెడ్ జోష్

**మరో 22 కీలక పదవులు భర్తీ..**
**అమరావతి జేఏసీకి 2**
**కేటాయింపురాయపాటి శైలజకు మహిళా కమిషన్**
**ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఆలపాటి సురేశ్ టీడీపీకి 16, జనసేనకు 3, బీజేపీకి1టీడీపీ 16 మందిలో 8 మంది బీసీలే ఇప్పటిదాకా 101 కార్పొరేషన్ సీట్లు భర్తీ.. ఆప్కాబ్ చైర్మన్‌గా గన్ని**

రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీ కొనసాగుతోంది. తాజాగా 22 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)కి చెందిన ఇద్దరికి కీలక పదవులు దక్కాయి. అమరాతి జేఏసీలో చురుగ్గా వ్యవహరించిన డాక్టర్ రాయపాటి శైలజను ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా, ఆలపాటి సురేశ్‌ను ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించారు. మొత్తం 22 పదవుల్లో టీడీపీకి 16, జనసేనకి 3, బీజీపీకి 1, అమరావతి జేఏసీకి 2 పదవులు దక్కాయి.




# హే రామ్

**జగన్ జమానాలో 274 కోట్లు హాంఫట్**
**వలంటీర్లకు శిక్షణ పేరిట నయా దోపిడీ**
**పేరుకు రామ్ ఇన్ఫో.. అక్కడి నుంచి ఐప్యాక్‌కు?**
**సూపర్ స్కెచ్‌తో రామ్‌కు ఏటా 68 కోట్లు చెల్లింపు**
**వలంటీర్లకు ఎలాంటి శిక్షణా ఇవ్వని కంపెనీ**
**వైసీపీకి ఉపయోగపడేలా ఐప్యాక్ తరీఫుదు**
**ప్రతిఫలంగా రామ్ నుంచి ఆ సంస్థకు సొమ్ములు?**
**'నిధుల'పై విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి.. ఇదీ కాంట్రాక్టు**

అమరావతి చీఫ్ బ్యూరో పల్లె వెలుగు

జగన్ జమానాలో ప్రజలకు సేవ పేరిట తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థ వైసీపీకి ఉపయోగపడితే.. వలంటీర్లకు శిక్షణ పేరిట అస్మదీయులకు భారీగా ప్రయోజనం చేకూర్చారు. సర్కారు సొమ్ముతో స్వప్రయోజనాలు పొందేందుకు సరికొత్త దోపిడీకి తెరదీశారు. అధికారికంగా ఈ 'విషయం' బయటకు రాకుండా రూ.274 కోట్లు దోపిడీ చేశారు. రామ్ ఇన్ఫో అనే సంస్థను ముందు పెట్టి.. వైసీపీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన ఐప్యాక్‌కు నిధులు మళ్లించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. వలంటీర్ల శిక్షణకు ఎంపిక చేసిన రామ్ ఇన్ఫో శిక్షణ ఇచ్చిందయితే లేదు. కానీ ఆ పేరిట ఆ సంస్థకు సొమ్ములు చెల్లించారు. శిక్షణ కార్యక్రమాలను పరోక్షంగా



## అధికార లాంఛనాల మధ్య మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి

**పార్థివదేహాన్ని స్వయంగా మోసిన మంత్రి లోకేష్, దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలన**

**వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులు**



## అమర వీరుడా!ఇక సెలవు

సత్యసాయి జిల్లా: చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు

అమరవీరుడు మురళి నాయక్ అంత్యక్రియలు ఆదివారం ఉదయం పూర్తయ్యాయి,సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లి తండాలో ప్రభుత్వ అధికారుల వాంఛనాలతో వీరజవాను మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి అయ్యాయి.

మురళీనాయక్ కుటుంబం వద్దకు మంత్రులు పవన్, లోకేశ్, సవిత, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఇతర ప్రముఖులంతా హాజరయ్యారు. వీరజవాన్ మురళీనాయక్కు నివాళు లర్పించారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు. **మురళీనాయక్ తండాగా మారుస్తాం** మురళీనాయక్ కుటుంబా నికి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్

## తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





స్థానిక పోరు ఇప్పట్లో రానంటున్నాయ్.. ఒకవైపు ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సర్వం సన్నద్ధమైన సామాజికవర్గాల రిజర్వేషన్లు బ్రేక్ వేస్తున్నాయి. ప్రధానంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పంచాయతీ తేలే వరకు స్థానిక ఎన్నికలు జరిగే సంకేతాలు కనిపించడం లేదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఎన్నికలను ఊరిస్తూ వాయిదాలు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం జనగణనతోపాటు కులగణన కూడా చేపట్టే అవకాశాలు ఉండడంతో గ్రామపంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే అని అభిప్రాయంతో ఆశావహులు నిరాశ చెందుతున్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచేందుకు సవరణ కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి




# పంచాయతీ ఎన్నికలపై అయోమయం

**నోబిడ్ అయిన పొగాకు బేళ్లను వెనక్కి తీసుకెళ్తున్న రైతులు**
**దక్షిణాది పొగాకు మార్కెట్‌లో ఆందోళనకర పరిస్థితి**
**వేలం ప్రారంభించి రెండు మాసాలు.. 15శాతం లోపే కొనుగోళ్లు**
**గరిష' ధరలపై వ్యాపారుల సీలింగ్**
**కిలో రూ.280కి మించకుండా నియంత్రణ**
**మీడియం, లోగ్రేడ్‌ల పట్ల విముఖత**
**నిత్యం భారీగా నోబిడ్‌లు**
**కొనుగోళ్లను తగ్గించిన ఎగుమతిదారులు**
**ఆందోళన చెందుతున్న రైతులు**
**నేడు బోర్డు అధికారులు, వ్యాపార, రైతు ప్రతినిధులతో మంత్రుల భేటీ**

# సంక్షోభం దిశగా..



రాష్ట్రంలో2024-25 సంవత్స రా నికి పొగాకు బోర్డు 160 మిలి యన్ కిలోల పంట ఉత్పత్తికి అనుమతి ఇచ్చింది. అందులో దక్షిణాదిలోని 11 కేంద్రాల పరిధిలో 105 మిలియన్ కిలోలు పండించాల్సి ఉంది. అయితే గత మూడేళ్లుగా మార్కెట్ ఆశాజనకంగా ఉండటం, ఈ సీజన్‌లో వాతావరణం ఇతర పంటలకు అనుకూలిం చకపోవడంతో దక్షిణాది రైతులు విస్తారంగా పొగాకు సాగు చేశారు. ఫలితంగా పంట ఉత్పత్తి భారీగా పెరి గింది. సుమారు 161 మిలియన్ కిలోలు ఉత్పత్తి అయినట్లు బోర్డు అధికారులు అంచనా వేసి మార్చి 10న కొనుగోళ్లను ప్రారంభించారు. తొలుత ఒకింత హాట్‌హాట్‌గానే కొన్న వ్యాపారులు అనంతరం క్రమం గా తగ్గిస్తూ వస్తున్నారు. తొలిరోజు గరిష' ధర కిలోకు రూ.280 ఇచ్చిన వారు ఆతర్వాత కూటమి కట్టారు. సీలింగ్ పెట్టి అదే గరిష' ధరను కొనసాగిస్తూ

# పంచాయతీ ఎన్నికలపై అయోమయం

నివేదిక పంపించారు. సవరణ కావాలంటే పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయాల్సి ఉంటుంది. కేంద్రం ఈ ప్రక్రియ ఇంకా మొదలు పెట్టకపోయినా రాష్ట్ర ప్రభుత్వం జూలైలో ఎన్నికలంటూ ఆశలు కల్పిస్తున్నారు. దీంతో ఎలక్షన్ల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు అయోమయంలో పడ్డారు. 2024జనవరి నెలలో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం ముగిసినా ఎన్నికలపై ఇప్పటికీ గందరగోళ పరిస్థితి వీడటం లేదు. ప్రస్తుత రిజర్వేషన్ల పరిస్థితుల్లో మరో ఆరు నెలల పాటు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపల్, జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమే అంటూ అధికారులు ఆశావహులు ఉన్నారు. అధికార యంత్రాంగం ఓటర్ జాబితాతో పాటు ఇతర ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల కమిషన్ గుర్తులతో పాటు సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచారు. కానీ ఆశావహులకు ఎదురుచూపులు మాత్రం తప్పడం లేదు.

– **నోటిఫికేషన్ రావడమే తరువాయి..** రాజన్నసిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం చెప్పినట్లు జూలైలో ఎన్నికల వచ్చిన అధికార యంత్రాంగం మాత్రం గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధంగా ఉన్నారు. 2019 గ్రామపంచాయతీ ఎన్నికలు రాజన్నసిరిసిల్ల జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించింది. ఈసారి కూడా మొదట్లో మూడు విడతలుగా ఏర్పాటు చేసినా రెండు విడతల్లోనే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆదేశించడం దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 260 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో మొదటి విడతలో 137 సర్పంచ్‌లు, 1,888 వార్డులు, రెండో దశలో 123 గ్రామాలు, 1,080 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేశారు.

– **ఓటరు జాబితా రెడీ...** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు కీలకంగా ఉండే ఓటరు జాబితాను సిద్ధం చేశారు. 260 గ్రామపంచాయతీల్లో మూడు లక్షల 46 వేల 259 మంది ఓటర్లు ఉన్నట్లు లెక్క తేల్చారు. ఇందులో పురుషులు 1,67,686 మంది, మహిళలు 1,78,553 మంది, 20 మంది ట్రాన్స్‌జెండర్ ఓట్లు ఉన్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తారు. 200 మంది ఓటర్లు ఉన్న చోట ఒక ప్రీసైడింగ్ అధికారి, ఒక పోలింగ్ అధికారి ఉంటారు. 201 నుంచి 400 వరకు ఒక ప్రీసైడింగ్ అధికారి ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 వరకు ఉండే పోలింగ్ కేంద్రంలో ప్రీసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించనున్నారు. జిల్లాలో 200 మంది ఓటర్లు ఉండే పోలింగ్ కేంద్రాలు, 134 ఉండగా, 400 ఓటర్లు ఉన్న కేంద్రాలు 468 ఉండగా, 650 ఓటర్లు ఉన్నవి 76 కేంద్రాలు ఉన్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యుల అభ్యర్థులకు 20 గుర్తులు కేటాయించారు. సర్పంచ్‌లకు సంబంధించి పింక్ కలర్ బ్యాలెట్ పత్రం, వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాన్ని సిద్ధం చేస్తున్నారు. సర్పంచ్‌ల ఎన్నికల గుర్తుల్లో ఉంగరం, కత్తెర, పుట్‌బాల్, బ్యాట్, బ్యాట్స్‌మెన్, స్టంప్స్, లేడీ పర్స్, టీవీ రిమోట్, టూత్ పేస్ట్, పాన్, చెత్తడబ్బా, బెండకాయ, కొబ్బరి చెట్టు, వజ్రం, నల్ల బోర్డు, బకెట్, డోర్ హ్యాండిల్, చేతికర్ర, మంచం, బిస్కెట్, వేణువు, జల్లెడ, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, పడవ, చైన్, చెప్పులు, గాలిబుడగ, తదితర గుర్తులు ఉన్నాయి. వార్డు సభ్యులకు సంబంధించి పొయ్యి, స్టూల్, బీరువా, గ్యాస్ సిలెండర్, గౌన్, ఈల, కుండ, గరాట, ముకుడు, డిష్ ఏంటీనా, ఐస్‌క్రీమ్, గాజు గ్లాస్, పోస్ట్ డబ్బా, కవర్, కటింగ్ ప్లేయర్, హాకీ, కర్రబంతి, నైక్ టై, విద్యుత్ స్థంబం, షటిల్, గుర్తులు కేటాయించారు. గుర్తుల్లో కొన్ని గుర్తుంచుకోవడం కష్టమే అన్నట్లుగా భావిస్తున్నారు.

# సంక్షోభం దిశగా..

కనిష' ధరలను మాత్రం తగ్గించి వేశారు. అదేసమయంలో వేలం కేంద్రాల వెలుపల పలుచోట్ల అక్రమ కొనుగోళ్లు చేస్తున్నారు. రెండు నెలల్లో 24 మిలియన్ కిలోలు మాత్రమే కొనుగోలు ప్రస్తుతం సీజన్ మార్కెట్‌లో ఇప్పటి వరకు సుమారు 24 మిలియన్ కిలోల పొగాకు మాత్ర మే కొనుగోలు జరిగినట్లు అధికార వర్గాల సమా చారం. సగటున కిలోకు రూ.262 ధర లభిం చింది. ఆ ప్రకారం చూస్తే ఈ ఏడాది సగటు ధరలు గణనీయంగా తగ్గే అవకాశాలు కనిపిస్తు న్నాయి. గతం కన్నా అన్ని రకాల ఉత్పత్తి ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుత మార్కెట్ పరిస్థితి రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ సమయంలో వ్యాపారులను, రైతులను సమన్వయం చేయడంలో పొగాకు బోర్డు అధికారులు విఫలమయ్యారు.

**మీడియం, లోగ్రేడ్‌లను కొనుగోలు చేయని వ్యాపారులు** వ్యాపారులు మీడియం, లోగ్రేడ్ పొగాకు వైపు కన్నెత్తి చూడటం లేదు. ప్రత్యేకించి ఎక్స్‌పోర్టర్లుగా ఉన్న కంపెనీల బయ్యర్లు కొనుగోళ్ల శాతాన్ని పూర్తిగా తగ్గించి వేశారు. సాధారణంగా రోజువారీ ఈ కంపెనీలు 25శాతంపైనే కొనుగోలు చేస్తుంటాయి. ప్రస్తుతం అందులో సగం కూడా కొనడం లేదు. చిన్న డీలర్లదీ అదే పరిస్థితి. ఇక ప్రధానమైన ఐటీసీ సాధారణంగా 35నుంచి 40శాతం బేళ్లను కొంటుంది. అలాంటిది ప్రస్తుతం 60శాతం వరకూ కొనుగోలు చేస్తున్నప్పటికీ ధరలను మాత్రం పెంచడం లేదు. ప్రత్యేకించి మీడియం, లోగ్రేడ్‌ల జోలికి వెళ్లడం లేదు. రోజువారీ వేలం కేంద్రాలకు వచ్చే బేళ్లలో ఈతరహా 50శాతం వరకూ ఉంటుండగా అందులో సగం నోబిడ్ అవుతున్నాయి. మేలు రకం బేళ్లకు మున్ముందు మంచి ధర లభిస్తుందన్న ఆశతో కోల్డ్‌స్టోరేజీల్లో పెట్టిన రైతులు.. ఇళ్ల వద్ద ఉన్న మీడియం, లోగ్రేడ్ బేళ్లను వేలానికి తెస్తూ వాటిని వ్యాపారులు కొనుగోలు చేయక వెనక్కి తీసుకెళ్తూ అవస్థ పడుతున్నారు.

**నేడు మంత్రుల ప్రత్యేక సమావేశం** పొగాకు మార్కెట్‌లో పరిస్థితిని గుర్తించి జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ స్వామి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ పక్షం క్రితం ఒంగోలు-1 వేలం కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. నాలుగు రోజుల క్రితం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఒంగోలు-2 కేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్ అన్సారియా సైతం వేలం తీరును ప్రత్యక్షంగా చూశారు. ఇతర పార్టీల, రైతు సంఘాల నాయకులు వేలం కేంద్రాలను సందర్శిం చారు. ఈనేపథ్యంలో పొగాకు మార్కెట్‌పై అధికార టీడీపీ మరింత ద ృష్టి పెట్టింది. తదనుగుణంగా సోమవారం ఒంగోలులో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ స్వామిలు ఈ అంశంపై సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రకాశం భవన్‌లో జరిగే సమావేశానికి బోర్డు అధికారులు, వ్యాపార, రైతు ప్రతినిధులు హాజరు కానున్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతి నిధులు పాల్గొనను న్నారు. పాల్గొననున్నారు.ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. అందులో వాస్తవ పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రైతులకు మేలు చేకూరేలా నిర?యాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# హే రామ్

ఆత్మీయ సంస్థ ఐప్యాక్‌నే చేపట్టింది. సర్కారు చెల్లించిన రూ.274 కోట్లలో సింహభాగం ఐ ప్యాక్ టీమ్‌కే వెళ్లిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదో.. జగన్ మార్క్ దందాగిరి. చడీచప్పుడు లేకుండా సాగిపోయిన దోపిడీ లోగుట్టు తాజాగా బట్టబయలైంది జగన్ ప్రభుత్వంలో గ్రామ, వార్డు సచివాలయల సిబ్బందికి శిక్షణ, పర్యవేక్షణ, సమన్వయం అనే బాధ్యతను రామ్ ఇనో౼అనే సంస్థకు కట్టబెట్టారు. ప్రభుత్వం విధాన నిర?యం తీసుకోకముందే, స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకముందే రామ్ ఇనో౼ను ఎంపిక చేశారు. తనతో పాటు మరో రెండు కంపెనీలను కలుపుకొని కన్సార్టియంగా రామ్ ఇనో౼ముందుకొచ్చింది. కన్సార్టియంలో ఉపాధి టెక్నో సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్, మాక్స్ డిటెక్టివ్ అండ్ గార్డింగ్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీలున్నాయి. సాధారణంగా ఒక సంస్థను ఒక ప్రయోజనం కోసం ఎంపిక చేసి కాంట్రాక్ట్ ఇవ్వాలనుకుంటే ముందుగానే కాలపరిమితి ఎన్నేళ్లు ఉంటుందో చెబుతారు. ఏడాది లేదా రెండేళ్ల కాలపరిమితిని నిర్దేశిస్తారు. రామ్ ఇనో౼ విషయంలో అలా చేయలేదు. సొంత పనేకదాని అనుకున్నారేమో ఏకంగా నాలుగేళ్లపాటు ఈ సంస్థ సేవలు అందిస్తుందని 2021 మే 31న జారీ చేసిన జీఓ 13లో పొందుపరిచారు. అంటే.. జగన్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఈ కంపెనీ సేవలు కొనసాగుతాయని స్పష్టత ఇచ్చారు. ఏటా ఈ కంపెనీకి 68.62 కోట్ల రూపాయలు చెల్లించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. నిజానికి రామ్ ఇనో౼కు 2020కి ముందే కాంట్రాక్ట్ ఇచ్చారు. ఆ తర్వాత నింపాదిగా 2021 మే 31న కాంట్రాక్ట్‌కు పరిపాలనా అనుమతి, బడ్జెట్ కేటాయింపును ఖరారు చేస్తూ జీఓ ఇచ్చారు. అదే ఏడాది జూలైలో ఇచ్చిన జీఓ 16లో వలంటీర్ల శిక్షణే ప్రధాన అంశమని పేర్కొన్నారు. గ్రామ, వార్డు వలంటీర్లకు శిక్షణ పేరిట రామ్ ఇనో౼కు నాలుగేళ్లలో కలిపి మొత్తం 274.48 కోట్ల రూపాయలు జగన్ ప్రభుత్వం చెల్లించింది. ఇది ముందే ఫిక్స్ కావడంతో చెల్లింపుల్లో జాప్యం జరగలేదు. అయితే రామ్ ఇనో౼ఎక్కడా శిక్షణ ఇచ్చింది లేదని ఎంతోమంది వలంటీర్లు చెబుతున్నారు. శిక్షణకు సంబంధించి ప్రభుత్వం వద్ద ఎలాంటి డేటా కూడా లేదు. కానీ ఏటేటా ఆ కంపెనీకి 68.62 కోట్ల చొప్పున చెల్లింపులు జరిగిపోయాయి. రామ్ ఇనో౼అసలు ఏం చేసిందో ఎవరికీ తెలియదు.

**శిక్షణ ఇచ్చింది ఐప్యాక్** వలంటీర్లకు అనధికారికంగా ఐప్యాక్ ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు. ఇంకా వారిపై సూపర్ బాస్‌లుగా మండలం, డివిజన్, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక ప్రతినిధులు పనిచేశారు. ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేయించాలని ప్రచారం చేశారు. ప్రతిపక్షాలపై తప్పుడు ప్రచారం చే శారు. ఇలాంటి శిక్షణ ఇచ్చింది ఐప్యాక్ సంస్థే అని వలంటీర్లు ఇప్పటికీ చెబుతున్నారు. వలంటీర్లు పూర్తిగా రాజకీయ కోణంలో వైసీపీ, ఐప్యాక్ నియంత్రణలోనే పనిచేశారు. ఎన్నికల సమయంలో అదే నిరూపితమైంది. కొందరయితే వైసీపీ కోసమంటూ ఉద్యోగాలకు రాజీనామాలు చేసి వెళ్లిపోయారు.

**ఇదీ కంపెనీల చరిత్ర** టెండర్ దక్కించుకున్న రామ్ ఇనో౼ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ. కన్సార్టియంగా తెచ్చుకున్న వాటిల్లో ఉపాధి టెక్నో సర్వీసెస్ సంస్థ ప్రైవేటు ఉద్యోగాలు ఇచ్చేది. మాక్స్ అనే మరో సంస్థ సెక్యూరిటీ గార్డులను సమకూర్చే ఏజెన్సీ. ఇవన్నీ కలసి వలంటీర్లకు ఏమి శిక్షణ ఇచ్చాయన్నది ఇప్పటికీ అంతుచిక్కడం లేదు. శిక్షణపై గ్రామ, వార్డు సచివాలయ విభాగం గతంలో పర్యవేక్షించిన దాఖలా లేదు. ఎలాంటి శిక్షణ ఇచ్చారో ఆరా తీసిందీ లేదు. అడిగేవారే లేకపోవడం, థర్డ్ పార్టీ పర్యవేక్షణ లోపించడంతో దోపిడీ అడ్డూఅదుపూ లేకుండా సాగిపోయింది. ఈ ఉదంతంపై సీఐడీ లేదా ఏసీబీతో విచారణ జరిపిస్తే సొమ్ము అసలు ఎవరికి చేరిందో, ప్రభుత్వ సొమ్ము తిన్నది ఎవరో తెలుతుందని, వాస్తవాలు వెలుగు చూస్తాయని సీనియర్ ఐఏఎస్ అధికారులు చెబుతున్నారు.

**దొడ్డి దారిన ఐప్యాక్‌కు?** జగన్ అధికారంలోకి రాకముందు ఆయన రాజకీయ వ్యూహ, ప్రతివ్యూహాలు, కార్యక్రమాలు, ప్రచార వ్యవహారాలను ఐప్యాక్ సంస్థ చూసింది. ఇందుకు ఆ సంస్థకు ఎంత ఇచ్చారో, దానికి లెక్కాపత్రం ఉందో లేదో ఆ పార్టీలోని వారికే తెలియదు. వైసీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఆ సంస్థ చేయని పనిలేదు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక కూడా ఐప్యాక్‌తో అనుబంధాన్ని కొనసాగించారు. ప్రభుత్వ పాలనలోనూ దాని సేవలను ఉపయోగించుకున్నారు. అయితే వైసీపీకి రాజకీయ వ్యూహకర్తగా పనిచేసిన ఐ ప్యాక్‌కు ప్రభుత్వ సొమ్ము చెల్లిస్తే రాజకీయ దుమారం చెలరేగుతుంది. ప్రభుత్వంఇరకాటంలో పడుతుంది. ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ సొమ్ము దోచిపెడుతున్నారన్న విమర్శలకు జగన్‌సమాధానం చెప్పాల్సి ఉంటుంది. దీంతో ఐప్యాక్ సేవలు పొందుతున్నారన్న విషయం తెరమీదకు రాకుండా మాస్టర్‌ప్లాన్ వేశారు. ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ (ఎఫ్ఓఏ) పేరిట ఓ సంస్థను తెరమీదకు తీసుకొచ్చి, దానికి ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించి, ఏటా కోట్ల రూపాయలు చెల్లించేలా ప్లాన్ వేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే 2019 డిసెంబరులోనే ఈ వ్యూహాన్ని అమలు చేశారు. ఇందుకు ఏపీటీఎస్‌ను, ఆ తర్వాత అవసరాల రీత్యా స ృష్టించిన గ్రామ, వార్డు సచివాలయాల విభాగాన్ని జగన్ వాడుకున్నారు. ఈ వ్యూహాన్ని అమలు చేసే బాధ్యతను జగన్ తన అస్మదీయ సంస్థ అయిన రామ్ ఇనో౼కు అప్పగించారు. అంతా ఓ పద్ధతి ప్రకారం జరిగింది.

# వైభవంగా ప్రభోత్సవం



**కొత్తపల్లి: పల్లె వెలుగు** మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో వెలిసిన ఈశ్వర స్వామి తిరుణాలలో భాగంగా రెండవ రోజు ఆదివారం ప్రభోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. శివపార్వతుల ఉత్సవమూర్తుల విగ్రహాలకు ఆలయ పురోహితులు లాల్ బహదూర్ శాస్త్రి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి ప్రభ వాహనంపై ఉత్సవ మూర్తుల విగ్రహాలను వేయించిపజేసి ప్రభోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. గ్రామంలోని పుర వీధుల గుండా మేళ తాళాలు, భాజా భజంత్రీలు నడుమ అంగరంగ వైభవంగా సాగింది. ప్రభోత్సవం జరుగుతుండగా మహిళలు, యువతులు, ఉత్సవ విగ్రహాలకు కాయ, కర్పూరం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వైభవంగా సాగిన ఈ ప్రభోత్సవం కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.

# కూటమిలో నామినేటెడ్ జోష్

టీడీపీ తీసుకున్న 16 పదవుల్లో 8 మంది బీసీలకు అవకాశం ఇవ్వగా మిగిలిన వారు ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారున్నారు. మాజీ మంత్రులు పీతల సుజాత, కేఎస్ జవహర్‌కు కార్పొరేషన్ల చైర్మన్ పదవులు దక్కాయి. టీడీపీ ఆరోగ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జెడ్. శివప్రసాద్‌కు కూడా చైర్మన్ పదవి లభించింది. యువగళం పాదయాత్రలో లోకేశ్‌కు ఆరోగ్యపరమైన విషయాలను ఈయనే పర్యవేక్షించారు. గత ఏడాది సెప్టెంబరు 24న నామినేటెడ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలి విడతలో 20 కార్పొరేషన్లకు, తర్వాత అదే ఏడాది నవంబరులో 59 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. మధ్యలో ఏఎంసీలు, డీసీసీబీ, డీసీఎంఎసలకు నియామకం చేపట్టగా తాజాగా 22 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. దీంతో మొత్తం 101 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించినట్లయింది.

**'రెరా' చైర్మన్‌గా శివారెడ్డి?** రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) చైర్మన్‌గా అమరావతి పరిరక్షణ సమితి జేఏసీ చైర్మన్ శివారెడ్డిని ప్రభుత్వం నియమించనున్నట్లు తెలిసింది. ఆ మేరకు సీఎం చంద్రబాబు నిర?యం తీసుకున్నట్లు సమాచారం. 22 నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసేందుకు సర్కార్ నిర?యం తీసుకుంది. రెరా చైర్మన్ పోస్టును సెర్చ్ కమిటీ ద్వారా ఎంపిక చేస్తారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ తుది ఎంపిక చేయాల్సి ఉండటంతో కొంత సమయం పట్టే అవకాశముంది. వైసీపీ హయాంలో రాజధాని అమరావతి కోసం పోరాడిన శివారెడ్డికి ఈ పదవిని ఇవ్వడం ద్వారా అమరావతి పరిరక్షణ సమితికి న్యాయం చేసినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ఆప్కాబ్ చైర్మన్‌గా గన్ని**

**విధేయతకు బాబు వీరతాడు** ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్(ఆప్కాబ్) చైర్మన్‌గా ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు నియమితులయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ పదవి కూడా ఆయనను వరించింది. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే అయిన గన్ని.. 2024 ఎన్నికల్లో పార్టీ నిర?యానికి కట్టుబడి ఉంగుటూరు స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో గన్నికి ఎమ్మెల్సీ లేదా మరో పదవి ఇస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఆరంభంలో మంత్రి లోకేశ్ ఉండి నియోజకవర్గ పర్యటనలో గన్నిని ఉద్దేశించి.. 'రండి ఆప్కాబ్ చైర్మన్ గారూ..' అని పలకరించారు. తాజాగా ఆప్కాబ్ చైర్మన్‌గా గన్ని నియమితులయ్యారు. కాగా.. తన మీద నమ్మకంతో డీసీసీబీ చైర్మన్ పదవితో పాటు ఆప్కాబ్ చైర్మన్‌గా నియమించడం పట్ల చంద్రబాబు, లోకేశ్‌లకు గన్ని క ృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నడలుడం లో శ్రీ ఆంజనేయస్వామి 101 ఎడలు, భూతప్ప సేవా

**అమరాపురం పల్లె వెలుగు 11:** మండల పరిధిలోని వలస పంచాయతీ, నడులుడం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దినచర్య కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం స్వామివారిని పురవీధుల గుండా గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం భక్తాజులు డిజె సౌండ్ వాయిద్యాలతో నాట్య ప్రదర్శనలతో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి అన్న ధాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం సాంస్క ృతిక కార్యక్రమాల్లో భాగంగా భక్తి భజన కీర్తనలు ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి వారికి 101 ఏడే పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. భూతప్ప సేవా కార్యక్రమాలు చేపట్టారు. వలస, విరుపసముద్రం, నడులుడం గ్రామాల ప్రజలతో పాటు,



యావన్మ%శీ%ది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి క ృపకు పాత్రులైనారు. ఉదయం నుంచి రోజంతా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటి తో నూతన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కార్యక్రమాలు ముగిసినట్లు నిర్వహకులు చిత్రశేఖర్ తెలిపారు. ఈ దైవ కార్యానికి సహకరించిన గ్రామస్థులకు ప్రతివక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలస మాజీ సర్పంచ్ ఎల్.శివరుద్రప్ప, సర్పంచ్ నాగవేణి హితేంద్ర, నడులుడం గ్రామ ఆలయ పర్యవేక్షకులు చిత్ర శేఖర్, వలస నాగేంద్రప్ప మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇదేంది ధనుంజయా

**ఐఏఎస్‌గా పనిచేసి పరారా..**

**మద్యం స్కామ్ విచారణకు డుమ్మా**

**సర్పంచ్ నుంచి ఐఏఎస్ స్థాయికి**

**వైఎస్ ఆశీర్వాదంతో అండమాన్ నుంచి ఆంధ్రాకు.. ఆ కుటుంబానికి అభిమాని**

**గత ప్రభుత్వంలో సీఎంవోలో చక్రం**

**జగన్ కోసం ఎన్నో పాపాలు**

**ఇప్పుడు జైలు భయంతో పరార్**

**3 రాష్ట్రాలలో పోలీసుల గాలింపు**

ఆయన.. ఐఏఎస్‌గా పనిచేశారు. అందులోనూ సాదా సీదా కాదు. ముగ్గురు ముఖ్యమంత్రుల మన్ననలు చూరగొన్న ఆఫీసర్. అండమాన్‌లో ఉండాల్సిన వ్యక్తి వైఎస్ఆర్ చొరవతో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. చంద్రబాబు హయాంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా రెండేళ్లు పనిచేశారు. జగన్ హయాంలో సీఎంవోలో చేరి పదవీ విరమణ చెందారు. కాకపోతే వైసీపీ పాలనలో సర్వాధికారాలు తనవే అంటూ చేసిన అక్రమాలు మెడకు చుట్టుకోవడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయనే.. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి. ఒకప్పుడు రాష్ట్ర డీజీపీని, ఇంటెలిజెన్స్ చీఫ్‌ను సైతం నిరీక్షింపజేసిన ధనుంజయ్ రెడ్డి.. ఇప్పుడు ఎస్ఐ, కానిస్టేబుళు ఇంటికొస్తున్నారని తెలిసి పరారయ్యారు. చట్టాలు బాగా తెలిసిన ఆయనకు కేసులో నిందితుడిగా ఉన్నప్పుడు దర్యాప్తు అధికారులకు సహ కరించాలని తెలియదా? విచారణకు రమ్మంటూ నోటీసు ఇస్తే హాజరు కావడం తెలియదా? అంటూ బ్యూరోక్రాట్లలో చర్చ జరుగుతోంది. ఉమ్మడి కడప జిల్లా రాయచోటి సమీపంలోని ఒక పల్లెటూరుకు చెందిన ధనుంజయ్ రెడ్డి రాజకీయాలపై ఆసక్తితో విద్యాభ్యాసం పూర్తి కాగానే గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ప్రభుత్వ అధికారులకు ఉన్న పవర్ ఏమిటో గమనించి కలెక్టర్ కావాలనుకున్నారు. యూపీఎస్సీ పరీక్షల్లో మార్కులు తక్కువ రావడంతో డానిక్స్‌గా పిలిచే ఢిల్లీ అండమాన్ నికోబార్ సివిల్ సర్వీస్(ఏపీలో గ్రూప్-1 స్థాయి)కు ఎంపికయ్యారు. కడప జిల్లాకు చెందిన వైఎస్ రాజశేఖర రెడ్డి ఢిల్లీకి వెళ్లినప్పుడు తరచూ ఆయన్ను కలిసి అభిమానం చాటుకునేవారు. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ఆర్ ముఖ్యమంత్రి కావడంతో ఆయన ఆశీర్వాదంతో ఏపీకి వచ్చారు. ఇక్కడే ఐఏఎస్ (కన్‌ఫర్డ్) అయ్యారు. అదంతా పద్ధతి ప్రకారమే జరిగిందా అనేది పక్కనపెడితే ప్రభుత్వానికి పని చేయాల్సిన ఐఏఎస్ వైఎస్ కుటుంబానికి అభిమానిలా మారారు. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు కూడా ధనుంజయ్ రెడ్డికి ప్రాధాన్యం ఇచ్చారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో జగన్ శిబిరంలో చేరారు. గత ప్రభుత్వంలో ఆయన చేయని దందా, దౌర్జన్యం లేదు. తాడేపల్లి ప్యాలెస్‌లో ఉంటూ అవసరమైన వారిని పిలిపించి ఏదో ఒక రూపంలో బెదిరించడమే ఆయన వరస. ఈ క్రమంలో లిక్కర్ స్కామ్‌లో తలదూర్చి జగన్‌కు ఆయాచిత లబ్ధి చేకూర్చడంలో కీలక పాత్ర పోషించారనేది ప్రత్యేక దర్యాప్తు బ ృందం(సిట్) అభియోగం. దేశంలోనే అతిపెద్ద మద్యం కుభకోణంలో పలువురిని విచారించిన సిట్ అధికారులు ఎవరెవరి పాత్ర ఏంటనే సమాచారాన్ని సేకరించారు. ఏ1 రాజ్ కసిరెడ్డితో పాటు మరికొందరు వెల్లడించిన వివరాలకు ఆధారాలు సేకరించి ధనుంజయ్ రెడ్డిని నిందితుల(ఏ-31) జాబితాలో చేర్చారు.

## ఆర్ డి టీ తరలిపోతే చీకట్లోకి పేదల బతుకులు:మధుసూదన్ రెడ్డి

**అనంతపురం జిల్లా మే 11 పల్లె వెలుగు ప్రతినిధి** ఆర్ డి టీ తరలిపోతే చీకట్లోకి పేదల బతుకులు ఖాయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద అఖిలపక్ష కమిటీ జేఏసీ కన్వీనర్ సాకే హరి అధ్యక్షతన, దేశ ప్రజలకు భద్రత కల్పించడంలో అమరత్వం పొందిన మురళీ నాయక్కు నివాళులు అర్పించి, మౌనం పాటించారు. అనంతరం ఆర్.డి. టీ. ని కాపాడాలంటూ 6వ రోజు నిరసన దీక్ష చేపట్టారు.



# చరిత్ర మరచిన వీరతిమ్మాంబ

**-దైవందిన్నె సంస్థానానికి వన్నె తెచ్చిన ఆడపడుచు.**
**-గుజ్జువంశస్థుల ఆడపడుచుకు దైవందిన్నెలో ఆలయం.**

మంత్రాలయం మే11 పల్లె వెలుగు (ప్రతినిధి) అలనాటి చారిత్రక ఆనవాళ్ళు కాలగరరేలో కరిగి పోతున్నాయి. నాటి రాచరిక వ్యవస్థ భవిష్య తరాలకు స్ఫూర్తి కలిపించాలంటే నాటి పాలకుల ప్రజారంజక పాలన, రైతు సంక్షేమంపై చేపట్టిన చర్యలు, భారతీయ కళలు అంతరించి పోకుండా ఆ వికసించిన ఆధ్యత్మిక పాలకులు ఆదరించిన కళాపోషణ, ఆపత్సమయంలో వారి వీరోచిత యుద్ధవిద్యల నైపుణ్యాలు, వారి పాలనలో రూపుదిద్దుకొని వికసించిన ఆధ్యాత్మిక ఆలయాలు, సహచర రాజులతో వారి సన్నిహిత సంబంధాలు తదితరాలపై భావితరాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు చరిత్రపుటల్లో నాటి వైభవాలకు చోటు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది నగ్నసత్యం.మహారాజులు, మహారాణులు సైతం రాజ్యాలను కంటికిరెప్పలా కాపాడుకుంటూ వచ్చారన్న నగ్నసత్యాలను తెలుగు ప్రజల ముంగిళ్ళకు తీసుకురావాలనే ఆలోచనే ఈకథనం.

దైవందిన్న **సంస్థానం:-** గోల్కొండను నవాబులు పరిపాలిస్తున్న సమయంలో ప్రస్థుత ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని దైవందిన్నె గ్రామం ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించిన రాజ సంస్థానం. ఈ సంస్థానాన్ని గుజ్జువంశస్తుడైన పెద్దారెడ్డి భూపతి పాలించేవాడు. ఈయన సతీమణి మల్లాంబ. ఈరాజ దంపతులకు చాలాకాలం వరకు కలుగలేదు. సంతాన ప్రాప్తి కొరకు తమరాజ గురువును ఆశ్రయించారు ఆరాజ దంపతులు. రాజదంపతులకు సంతాన యోగముందని మొదటి సంతానంగా బాలుడు, రెండవ సంతానంగా బాలిక జన్మిస్తారని వీరిలో బాలిక అనన్య ప్రతిభాపాటవాలతో వీరకాంతగా, వీరమాతగా వాసికెక్కుతుందని మునీశ్వరుడు సెలవిచ్చి రాజదంపతులను ఆశీర్వదించారు. ఆ ముని ఆశీర్వాదంతో ఆరాజదంపతులకు మొదట నాగిరెడ్డి అను కుమారుడు జన్మించాడు. రెండవ సంతానంగా తిమ్మమాంబ జన్మించింది. మౌనీశ్వరుని ఆశీర్వాదంతో తమ్మమాంబ విద్యాబుద్ధులతో రాణిస్తూనే యుద్ధ విద్యల్లో ఆరితేరింది. 16 వసంతాల వయస్సులోనే తిమ్మమాంబ అపురూప సౌందర్యరాశిగా ఎదిగింది. ఆమెకు యుక్తవయస్సు రావటంతో పెద్దారెడ్డి భూపతి ప్రస్తుత నందికొట్కూరు సమీపంలోని సాథాన్ కోట ప్రభువు చంద్రశేఖరరెడ్డితో వివాహం జరిపించారు. వివాహానంతరం తిమ్మాంబ సాతాన్ కోటకువెళ్ళిపోయింది. చంద్రశేఖరరెడ్డి తిమ్మమాంబ దంపతులకు రామచంద్రారెడ్డి జన్మించారు.

సాతాన్ కోటను **చుట్టుముట్టిన కరువుకాటకాలు:-** వర్షాభావ పరిస్థితులు చుట్టుముట్టడంతో సాథాన్ కోట రాజ్యం కరువుకాటకాలతో విలవిలలాడింది. ఈ కారణంగా రాజ్యంలోని ప్రజలనుంచి పన్ను కట్టించుకోవడం ఆపేశాడు. ప్రజలను ఆదుకునేందుకు ఖజానాలోని ధనాన్ని వినియోగించారు. దీంతో గోల్కొండ నవాబుకు సకాలంలో కప్పం చెల్లించలేక పోయాడు. దీంతో ఆగ్రహించిన నవాబు సాథాన్ కోట రాజు నుంచి కప్పం వసూలు చేసుకురావాలని



మంత్రి ఖాదర్ ఖాన్, ఈయన కుమారుడైన సేనాధిపతి, వలిఖాన్ లను ఆదేశించారు. వీరి రాకను స్వాగతించిన రాజు చంద్రశేఖరరెడ్డి కప్పం చెల్లించే వరకు సాథాన్ కోటలోనే ఉండమని సేనాధిపతిని ఆదేశించిన నవాబు గోల్కొండకు వెళ్ళిపోయారు.

కప్పం పేరుతో సేనాపతి సాథాన్ కోటలో బిచాణా:- ఒక రోజు మంత్రికోరిక మేరకు రాజు చంద్రశేఖరరెడ్డి కోటలోని సైన్యంతో వేటకై అడవికి వెళ్ళారు. కోటలో ఒంటరిగా ఉన్న గోల్కొండ సేనాపతి వలీఖాన్ శిరోభారంతో ఉద్యానవనంలోకి వెళ్ళాడు. అక్కడ పువ్వులు కోస్తున్న అపురూప సౌందర్యరాశి అయిన రాణి తిమ్మాంబను సేనాపతి చూసిమతిభ్రమించిన వలీఖాన్ రాణిని చేరుకోబోగా ఆమె తీవ్రంగా మందలించి కోటకు వెళ్ళిపోయింది. కోటలో తన చెలికత్తెలను పిలిచి నవాబుకు చెల్లించేందుకు కప్పం డబ్బును తీసుకు వచ్చేందుకు తాను దైవందిన్నె సంస్థానానికి వెళ్ళుతున్నానని రాజు వేటనుంచి రాగానే ఈవిషయం తెలియజేయాలని చెప్పి రాణి తిమ్మమాంబ వెళ్ళిపోయింది. మధోన్మత్తుడైన వలీఖాన్ కోటకు చేరుకొని తిమ్మమాంబ కోసం గాలించాడు. ఫలితం లేకపోవడంతో రాణి చెలికత్తెను పట్టుకొని తిమ్మమాంబ ఆచూకి చెప్పకపోతే చంపేస్తానని బెదిరించాడు. దీంతో భయపడిన చెలికత్తె రాణి దైవందిన్నెకు వెళ్ళిందని చెప్పింది. అది విన్న వల్లీఖాన్ వెంటనే దైవందిన్నెకు వెళ్ళి తిమ్మమాంబను తీసుకురాలని లేదంటే నిన్ను చంపేస్తానని చెప్పడంతో బెదిరిపోయిన చెలికత్తె దైవందిన్నెకు వెళ్ళిపోయింది. ఇదేమీ తెలియని రాజు చంద్రశేఖరరెడ్డి వేట బడలికతో కోటకు రాగానే అలసిపోయి నిద్రపోయాడు. చంద్రశేఖరరెడ్డి వేట బడలికతో అలసిపోయి నిద్రపోయాడు.

చంద్రశేఖరరెడ్డిని హత్యచేసిన వలీఖాన్:- ఉద్యానవనంలో జరిగిన సంఘటను తిమ్మమాంబ రాజుకు చెబితే తనకు చావు తప్పదని భావించిన వలీఖాన్ రాణి వచ్చేలోగా రాజును చంపితే చాలు ఇటు రాజ్యంతోపాటు అటు రాణి కూడా తన వశమౌతుందని భావించాడు. అనుకున్నదే తడువుగా నిద్రిస్తున్న రాజు చంద్రశేఖర రెడ్డిని వలీఖాన్ హతమార్చాడు. దీన్ని గమనించిన చంద్రశేఖరరెడ్డి మంత్రి రాజు మృతదేహాన్ని రహస్యంగా నూనె పాత్రలో భద్రపరచి దైవందిన్నె సంస్థానానికి వెళ్ళిపోయాడు. అంతకంటే ముందుగానే రాణి చెలికత్తె దైవందిన్నెకు చేరుకొని పెద్దారెడ్డికి జరిగిన సంఘటన చేరవేసి వెళ్ళిపోయింది. దైవందిన్నెకు చేరుకొన్న మంత్రి రాజు పెద్దారెడ్డి భూపతికి జరిగిన సఃఘటన వివరించాడు. ఈ విషయాన్ని తిమ్మమాంబకు తెలియనీయ కుండా ఆమెతో కలిసి సాథాన్ కోటకు చేరుకొన్నారు. అక్కడ చెలికత్తె ద్వారా భర్త హత్యోదంతం తెలుసుకొన్న తిమ్మమాంబ ఉగ్రరూపం చూసి భయంతో గదిలో దాక్కున్న వలీఖాన్ ను పరుషపు మాటలతో గది బయటికి వచ్చేలా చేసింది. వలీఖాన్ గది బయటకు రాగానే వలీఖాన్ తలను ఒక్క వేటుతో తెగనరికింది.

భర్తమృతదేహంతో సహగమనం:-తన భర్త మృతదేహంతో పాటు తానూ సహగమనం చేస్తానని తిమ్మమాంబ తండ్రి పెద్దారెడ్డిని అనుమతిని కోరింది. అందుకాయన ఒప్పకోక పోవడంతో తాను తన భర్త మృతదేహం చెంత పడుకుంటాను వెంటనే ప్రాణం పోతే సరి లేదంటే పక్కకు తీయమని కోరడంతో తండ్రి సరేనన్నాడు. క్షితిపై భర్త మృతదేహం పక్కన పడకోగానే తిమ్మమాంబ మరణించింది. జరిగిన సంఘటనలతో శోకతప్త హృదయాలతో సంస్కారాలు నిర్వహించిన తర్వాత రామచంద్రారెడ్డికి పట్టాభిషేకం నిర్వహించాడు పెద్దారెడ్డి భూపతి.

స్వప్నంలో తల్లిని తట్టిలేపిన తిమ్మమాంబ:- సాథాన్ కోటలో జరిగిన విషయాలు తెలియని తిమ్మమాంబ తల్లి మల్లాంబ గాఢనిద్రలో ఉండగా ఎవ్వరో తనను తట్టి లేపినట్లు కలగంది. కలలో తన నగలను దైవందిన్నె సంస్థానంలోని శ్రీవేంకటేశ్వరస్వామి మూర్తులకు అలంకరించేందుకు సాథాన్ కోట నుంచి తలారికి ఇచ్చి పంపగా ఆ తలారి ఆ నగలను కాజేయాలని దైవందిన్నె సమీపంలోని కంపాడు గ్రామం దగ్గర ఉన్న నల్లవంకలో ఫలానా స్థలంలో పూడ్చిపెట్టడం వల్ల తలారి మరణించాడని ఆ నగలను సేవకుడితోశతెప్పించి దేవిడీలోని ఆలయానికి కానుకగా అందజేసింది మల్లాంబ. గుజ్జువంశంలో వంశస్థుల ఇళ్ళలో వివాహాలు జరిగేముందు వధూవరుల పట్టుపీతాంబరాలు, పుస్తెలు, కాలిమెట్టెలు నాసన్నిధిలో ఉంచి పూజలు చేయాలని, మన వంశంలో పుట్టె పిల్లలకు పాలగరిటెను, ఉయ్యాలను కొనరాదని అలా చేయడం వల్ల మేలు జరుగుతుందని తిమ్మాంబ తల్లికి వరమిచ్చింది. వీరనారి తిమ్మమాంబకు దైవందిన్నెలో ఆలయం. వీరనారిగా, వీరపత్నిగా, వీరమాతగా విశిష్టతను సంతరించుకొన్న తిమ్మమాంబకు దైవందిన్నెలో ఆలయం నిర్మించిశ గుజ్జువంశస్తులు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ప్రతియేటా ఏప్రిల్ మాసంలో దేవిడీలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామికి తిమ్మాంబ కానుకగా ఇచ్చిన నగలు అలంకరించి రథోత్సవం నిర్వహించడం జరుగుతోంది. ఇంతటి విశిష్టతను సంతరించుకొన్న తిమ్మాంబను చరిత్రకారులు మరచిపోవడం బాధాకరం. సుమారు 50 సంవత్సరాల క్రితం దైవందిన్నెలో సురభి కంపెని ఆధ్వర్యంలో వీరతిమ్మాంబ నాటకం ప్రదర్శించడం గమనార్హం.



## నా అభిప్రాయం చెప్పటానికి భయపడను సినీ నటుడు ప్రకాశరాజ్



పల్లె వెలుగు మే 11 ప్రతినిధి పరిశ్రమలోని చాలామంది ప్రభుత్వానికి అమ్ముడు పోయారు. అందుకే వారు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మాట్లాడరు. నేను ఏదైనా సూటిగానే మాట్లాడతా. రాజకీయ విషయాలపై నా అభిప్రాయాన్ని ఎప్పటికప్పుడు బయట పెడుతుంటా. ఒకవేళ నాతో వర్క్ చేస్తే.. భవిష్యత్తులో మాకు సమస్యలు వస్తాయని కొందరు భావించి ఉండొచ్చు. అందుకేనేమో నాకు బాలీవుడ్లో అవకాశాలు తగ్గాయి. అయినా తగ్గేదేమీ లేదు. ఇలాంటివి చాలా పరిస్థితులు చూశా. విషయం ఏదైనా స్పష్టంగా నా గళం విప్పాలనే భావనతో ఉన్నా. ప్రభుత్వం ఏదైనా సరే... చర్చలను అణచివేస్తోంది. మరో విషయం ఏమిటంటే...ఒక విషయంపై మాట్లాడాలా? లేదా? అనేది నటీనటులపై ఆధారపడివుంటుంది. సినిమాల మేకింగ్ విషయంలో వారి కంటూ ఒక అవగాహన ఉండాలి. ఆ సినిమాను విడుదల చేయటానికి కూడా పోరాటం చేయాల్సి వుంటుంది. నిజం చెప్పాలంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు ఎందుకు మాట్లాడరంటే...ఇండస్ట్రీలోని సగంమంది నటీనటులు అమ్ముడుపోయారు. మరికొంతమందికి మాట్లాడే ధైర్యం లేదు. నా మిత్రుడు ఒకరు ఇదే విషయాన్ని చెప్పారు. నీకు ధైర్యం ఉంది. అందుకే నువ్వు మాట్లాడుతున్నావ్.. నాకు అంత ధైర్యం లేదు' అన్నాడు. అతడి పరిస్థితిని నేను అర్థం చేసుకోగలను. నేరాలు చేసిన వారినైనా చరిత్ర మాత్రం విడిచిపెట్టదు.' అని ప్రముఖ సినీనటుడు ప్రకాశోజ్ అన్నారు. విషయం ఏదైనా ఆయన దేశ విస్పష్టంగా ప్రకటిస్తుంటారు. పాలకుల అప్రజాస్వామిక విధానాలపై తన ఎక్స్ వేదికగా తన గళాన్ని వినిపిస్తుంటారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



తిరుపతి చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు వేసవికాలం ఎండల దృష్ట్యా ఈ మే 12వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 12 వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## కుప్పం రైల్వే స్టేషన్ పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) కుప్పం, మే 11 : కుప్పం రైల్వే స్టేషన్ లో రైలు పట్టాలపై ఆదివారం ఉదయం ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. శేషాద్రి ఎక్స్ ప్రెస్ రైలు రైలు కిందపడి కుప్పం రైల్వే స్టేషన్ లో మృతి చెందాడు. ఆత్మహత్య చేసుకున్నాడా? లేదా శేషాద్రి ఎక్స్ ప్రెస్ రైలు ఎక్కే క్రమంలో కాలు జారి కింద పడ్డాడా అనేది రైల్వే పోలీసు దర్యాప్తులో తెలియాల్సి ఉంది. కుప్పం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆర్మీ జవాన్ కు ఘన నివాళులు



చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు) మే 11 : కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలంలో కూటమి నేతలు వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ కు ఆదివారం ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు ఆర్మీ జవాన్ చిత్రపటంతో జైహింద్ జై భారత్ అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, జనసేన నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులను కలిసిన ముస్తాక్ అహమ్మద్...

పల్లె వెలుగు వెలుగోడు: హైదరాబాద్ హజ్ హౌసులోని భక్తులందరిని కలిసి హజ్ యాత్రకు వెళ్లే వారందరి సౌకర్యాలు మరియు వసతులు తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్. అలాగే ముఖ్యంగా ఆయన నంద్యాల జిల్లా, వెలుగోడులోని, జామియా దారుల్ ఉలూం కళాశాలలో గౌరవ ఉపాధ్యాయులు మరియు మిత్రులు మౌలానా జవాద్ అహ్మద్ సాహెబ్ కూడా హజ్ యాత్రకు వెళ్తున్నారని తెలిసి స్వయంగా కలవడం జరిగింది. ఈ సందరరేగా ఆయన దేశంలోని శాంతి, భద్రతలు కొరకు, రాష్ట్ర ప్రజల క్షేమం మరియు సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నార చంద్రబాబు నాయుడు గారి కొరకు అల్లాతో ప్రార్థించమని కోరారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 25 ఏళ్ల తర్వాత ఒక్క చోటికి



పల్లె వెలుగు గడివేముల గడివేముల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి పదవ తరగతి చదువుకున్న 1996-2000 సంవత్సరం పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికయ్యింది. రెండున్నర దశాబ్దాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.తోటి మిత్రులను ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ, క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం సందరరేగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులైన షంషీర్ మియ్యా, వెంకట చెన్నప్ప, శివారెడ్డి, జయమ్మ, వెంకటేశ్వర్లు, రమణ, సర్దార్ హుస్సేన్, నాగేశ్వరరావు, గోవర్ధనగిరి, సుబ్బరామయ్య, సుంకన్న, ప్రసాద్ మరియు పిచ్చి రెడ్డి ఉపాధ్యాయులను పూలమాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందరరేగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులమంతా ఒకచోట కలవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం అంతా కలిసి గ్రూప్ ఫోటోలు దిగి, సహపంక్తి భోజనాలు చేశారు.

## పెగళ్లపాడులో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ



మర్రిపాడు మే 11 పల్లె వెలుగు: దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి ప్రోత్సాహంతో, ఆయన మార్గదర్శకత్వంలో కూడిన ఆశీస్సులతో మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ టీడీపీ అధ్యక్షులు శాఖమూరి నారాయణనాయుడు ఆదేశాల మేరకు మర్రిపాడు మండలం, పెగల్లపాడు పంచాయతీ గ్రామ టీడీపీ అధ్యక్షులు, డబ్బుగొట్టు తిరుపతయ్య ఆధ్వర్యంలో శనివారం టీడీపీ సభ్యత్వ ఐడి కార్డుల పంపిణీ కోలాహాలంగా నిర్వహించారు. టిడిపి సభ్యత్వాలు నమోదు చేసుకోవడం వల్ల ప్రతి ఒక్కరికి భీమా లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుచకట్ల శ్రీనివాసులు, దుద్దుకూరు శేఖర్, పుచకట్ల సుధాకర్, మనం హనుమయ్య, డబ్బుగొట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా డబ్బుగొట్టు తిరుపతయ్య మాట్లాడుతూ ,ఇది కేవలం సభ్యత్వం మాత్రమే కాదు ి రాష్ట్ర అభివృద్ధికి, నైతిక రాజకీయాలకు, ప్రజాస్వామ్యానికి చేసిన ప్రతిజ్ఞ అని ఆయన పేర్కొన్నారు.

## జవాన్ మురళి నాయక్ కు ఘననివాళి.




బేతంచెర్ల మే 11పల్లె వెలుగు ). బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఉదయ్,ఎల్లకృష?, ప్రదీప్ ల ఆధ్వర్యంలో, జమ్మూ కాశ్మీర్ లో రెండు రోజుల క్రితం పాకిస్తాన్ సరిహద్దుల్లో, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలో జరుగుతున్న యుద్ధంలో, వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ తో పాటుగా,మృతి చెందిన భారత సైనికులకు అఖిల భారత విద్యార్థి, యువజన సమాఖ్య, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ దేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొందారని ఆయన దేశ చరిత్రలో నిలిచిపోయారన్నారు. అతి చిన్న వయసులోనే మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లోని పహల్గమ్ పర్యాటకులు పై కాల్పులు జరిపి 26 మంది అమాయక ప్రజల ప్రాణాలు తీసుకోవడం పిరికిపందల చర్య అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయటానికి, భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ ద్వారా, పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసిందని,ఉగ్రవాదులను అంతం చేయడానికి పాకిస్తాన్ భారత్ కు సహకరించాల్సింది పోయి, ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే విధంగా బార్డర్ లో కాల్పులకు తెగబడితే,పాకిస్తాన్ తో వీరోచితంగా పోరాడి అనంతపురం పూరం జిల్లాకు చెందిన జవాన్ మురళి నాయక్ అమరుడు అయ్యాడన్నారు.జవాన్ మరణానికి కారణమైన పాకిస్తాన్ కు తగిన గుణపాఠం భారత ఆర్మీ చెప్పాలని, వీర జవాన్ కుటుంబానికి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదుకోవాలని,ఈ సందరరేగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు మధు, కృష?, శేషాద్రి, గంగాధర్, సూర్య తేజ, రాజ వంశీ, నాగన్న, గణేష్, హరి, రాజా రమేష్ ,అశోక్, రాజేష్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్లో "ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

**-ఉ.9:30 గం.ల నుండి**
**మ.12:30 గం. వరకే పిజిఆర్ఎస్**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల (ప్రతినిధి. మే 11 . పల్లె వెలుగు ):ఈ నెల 12వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ సూచనల మేరకు వేసవి కాలాన్ని ద ృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లలోగా పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 12వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి... సిఐటియు



జూపాడుబంగ్లా మే 11 పల్లె వెలుగు ) ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు గోపాలక ృష? వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి. పి పకీర్ సాహెబ్ ఎం కర?.సిఐటియు మండల నాయకులు ఆకుల రాము పిలుపునిచ్చారు. స్థానిక మండలంలోని సిపిఎం పార్టీకి కేటాయించిన స్థలంలో సీఐటీయూ జెండాఆవిష్కణ కార్యక్రమానికి సిఐటియు నాయకులు ఆకుల రాము అధ్యక్షత వహించి జెండా ఆవిష్కరించడం జరిగినది.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు కేంద్రంలో రాష్ట్రంలో మారుతున్న కార్మికుల బ్రతుకులు కష్టజీవుల బతుకులు రైతుల ఆత్మహత్యలు వ్యవసాయ కూలీల వలసలు నివారించడం లేదని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం లేదని వారు ఆరోపించారు. ఆసంగీటీతరంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని. ఉపాధి పని చేస్తున్న కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు వేతనం ఆరు వందలు ఇవ్వాలని పనుల దగ్గర సౌఖ్యారలు కల్పించాలని ఉపాధి పనులు చేసే వారందరికీ పనిముట్లు ఇవ్వాలని రైతులకు గిట్టుబాటు ధర పార్లమెంటులో చట్టం చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె లో కార్యక్రమంలో మండలంలోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిలార్, భాష, విజయ్,ఆటో కార్మికులు మెకానిక్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## చలో సిద్దేశ్వరంను విజయవంతం చేయండి

### రాయలసీమ సాగునీటి సాధన సమితి



కొత్తపల్లి: పల్లె వెలుగు ఈనెల 31 వ తేదీన నిర్వహించే చలో సిద్ధేశ్వరంను విజయవంతం చేయాలని, సిద్దేశ్వరం అలుగు సాధన కోసం జరిగే ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు మహేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని పెద్ద గుమ్మడాపురం, ముసలిమడుగు, ఎదురుపాడు, యం. లింగాపురం, గోకవరం తదితర గ్రామాలలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు ఆదివారం ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడూ సంగమేశ్వరం దగ్గర మే 31 న జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతం చేసేందుకు మండలంలోని, రాయలసీమ జిల్లాలోని రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. శ్రీశైలం ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ఇంకా ఇప్పటి వరకు న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు. కేవలం వేయి కోట్ల నిధులతో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడితే 60 టీఎంసీల నీరు నిల్వ వుండి రాయలసీమలో త్రాగు, సాగునీటి కష్టాలను తీర్చవచ్చునన్నారు. ఈ సమావేశాలలో సమితి నాయకులు భాస్కర్ రెడ్డి, మనోజ్, విషు?వర్ధన్ రెడ్డి, మూసా కలిముల్లా, అయ్యపురెడ్డి, చెన్నయ్య, శ్రీరాములు, సుబ్బరాయుడు. స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసంతోత్సవంతో ముగిసిన కళ్యాణ వైభోగం



శిరివెళ్ల : మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ వేడుకలు ఆదివారం వసంతోత్సవంతో ముగిసినట్లు గ్రామ పెద్దలు ప్రముఖులు ప్రజలు తెలియజేశారు. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా కళ్యాణ వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అందరి జీవితాలూ మంగళకరంగా ఉందాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో గ్రామం మరియు ప్రజలందరూ అభివ ృద్ధి సాధించాలని ప్రధాన అర్చకులు కే శ్రీనివాసాచార్యులు ఆశీర్వచనాలు అందించారు. వేద పండితుల ఆశీర్వచనాలు మంత్రోఛరేణలు కళాకారుల న ృత్య ప్రదర్శనలు ధూప దీప నైవేద్య హోమాలు కళ్యాణ వేడుకల సందరరేగా కోటపాడు గ్రామం ఆధ్యాత్మిక వైభవంతో విరాజిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు

## రవ్వల కొండపై నృసింహ జయంతి స్వాతి వేడుకలు




బనగానపల్లె మే 11 పల్లె వెలుగు బనగానపల్లె పట్టణ శివారులో ఉండే రవ్వలకొండ మీద వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత భావన నరసింహ స్వామి దేవస్థానం నందు ఆదివారం నరసింహ జయంతి మరియు స్వాతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.,దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షుడు , ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త ,నిర్మాణ కర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు అయినటువంటి బాలిశెట్టి పావన నరసింహమూర్తి ఉదయం నుండి స్వామి వారికీ సుప్రభాతము సేవ, తులసీదళాలతో అర్చనలు, అభిషేకాలు, ఆకు పూజ కుంకుమార్చనలు మరియు ప్రత్యేక పూజలు స్వయంభు శివలింగానికి నవ నరసింహలు నవగ్రహాలు, పుట్టు శిలకు, బ్రహ్మంగారికి ,నాగులకు, పూజలునిర్వహించినట్లు ఆయన తెలియజేశారు స్వామివారి జయంతి స్వాతి వేడుకల సందరరేగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని స్వామి క ృపకు పాత్రులు అయ్యారని ఆయన తెలియజేశారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమము నిర్వహించారు

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన




బనగానపల్లె మే 11 పల్లె వెలుగు పత్రిక బనగానపల్లె పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన ఓ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో శాంతిరాం హాస్పిటల్ సహకారంతో అనుభవిజ్ఞులైన డాక్టర్లతో నిర్వహించిన రెండవ ఉచిత మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది.ఈ మెగా వైద్య శిబిరానికి బనగానపల్లె ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ హుస్సేన్ సాహెబ్ మరియు సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో గుండె, కంటి,ఎలక్ట్రో కార్డియోగ్రామ్ (%జుజ+%),ఎముకలు, కీళ్ళు, స్నాయువులు మరియు కండరాల విభాగాలకు సంబంధించినటువంటి ప్రసిద్ధమైనటువంటి వైద్యులు విచ్చేసి 300 మంది పైగా రోగులకు ఉచిత పరీక్ష నిర్వహించి సలహాలు, సూచనలు, ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి దాతల సహకారంతో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూసమస్యలతో బాధపడుతూ ఉన్న బీద ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇలాంటి మెగా వైద్య శిబిరాలలో అనుభవిజ్ఞులైన డాక్టర్లతో పరీక్షలు చేయించుకొని ఉచిత మందులు తీసుకొని అనారోగ్యాన్ని ఆరోగ్యకరంగా మార్చుకోవడానికి ఇలాంటి మెగా వైద్య సేవా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, యూత్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



బనగానపల్లె మే 11 పల్లె వెలుగు పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో నంద్యాల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య బనగానపల్లె మండల యూటీఎఫ్ అధ్యక్షులు ఎన్ ప్రతాప్ ,ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి శ్రీ మీనాక్షి రెటీనా అండ్ కంప్లీట్ ఐ కేర్ వైద్యురాలు శ్రీమతి డాక్టర్ బి.వి.క్రాంతి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె అక్కడికి వచ్చిన రోజులను పరీక్షించిఅన్ని రకాల కంటి సమస్యలకు వచ్చే వ్యాధులకు పరిష్కారం మరియు ఉచిత మందులను పంపిణీ చేశారు.షుగర్ వ్యాధిగ్రస్తులకు వచ్చే కంటి సమస్యలు నరాలకు శస్త్ర చికిత్సలు ,అత్యాధునిక మిషన్ ద్వారా చికిత్స చేయబడునని తెలియజేశారు .అంతేకాకుండా బనగానపల్లె లేజర్ , రెటీనా డిటాచ్మెంట్ సమస్యకు ఆపరేషన్ సౌకర్యం కలదని,కంటి నరముల స్కానింగ్ చేయబడునని ,కంటి నరాలకు ఇంజక్షను ,లేజర్లు చేయబడునని, కష్టతరమైన శుక్ల ఆపరేషన్లు చేయడం ,అద్దాలు అమర్చడం కంటికి దెబ్బ తగిలినప్పుడు అత్యవసర చికిత్సలు అందించబడునని తెలియజేశారు.అంతేకాకుండా నీటి కాసుల నిర్ధారణమరియు చికిత్స చేయబడునని కట్టు, కుట్టు, మత్తుసూది లేకుండా అధునాతన పద్ధతిలో నంద్యాలలో మున్సిపల్ ఆఫీసు ఎదురుగా మీనాక్షి రెటీనా అండ్ కంప్లీట్ ఐ కేర్ నందు చికిత్సలు శస్త్ర చికిత్సలు నిర్వహించబడునుఅని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నందాల జిల్లా అధ్యక్షులు పివి వరప్రసాద్, సహాధ్యక్షులు కే సత్య ప్రకాష్ జిల్లా కార్యదర్శి అరవిందు ,మండల అధ్యక్షులు ఎన్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు సి క ృష?య్య, గౌరవ అధ్యక్షులు బి సుధాకర్, జిల్లా కౌన్సిలర్లు ఎన్ సతీష్ ,పూజారి శ్రీనివాస్ ,యూటీఎఫ్ కార్యకర్తలు , వైద్య సిబ్బంది సతీష్ రెడ్డి, అస్సలామ్ ,వంశీ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంఎల్ఏ



కేసముద్రం, మే 11: ఆదివారం కేసముద్రం మున్సిపాలిటీ లోని సబ్ స్టేషన్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గుగులోత్ సెవేందర్ నాయక్ కుమార్తె వివాహానికి హాజరైన మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నజీర్ అహ్మద్, శ్రీనాథ్ రెడ్డి, నీలం దుర్గేష్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, వేం సంపత్ రెడ్డి, గొల్లపెల్లి వీరస్వామి, కొమ్ము రాహుల్, గుగులోత్ సురేష్, బానోత్ వీరు, ధరావత్ భీమా నాయక్, వాంకుడోత్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### పాక్ పై పక్కా ఆధారాలతో ఐరాసకు బ ృందాన్ని పంపిస్తున్న భారత్

ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిని ప్రపంచం ముందు మరోసారి ఎండగట్టేందుకు భారత్ సిద్ధమైంది. ముఖ్యంగా కశ్మీర్‌లో హింసకు పాల్పడుతున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్)ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ, ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలతో త్వరలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)కి ఒక ప్రతినిధి బ ృందాన్ని పంపనుంది.

## పయ్యావుల కేశవ్ తో బుడ్డా రాజశేఖర్ రెడ్డి భేటీ...



పల్లె వెలుగు వెలుగోడు: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వగ్రామానికి జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ ఆదివారం విచ్చేశారు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై చర్చించారు. శ్రీశైలంలో చేపట్టాల్సిన అభివ ృద్ధి పనులను మంత్రి పయ్యావుల కేశవ్ ద ృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రంథాలయంలో సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం.



బేతంచెర్ల మే 11(పల్లె వెలుగు. బేతంచర్ల శాఖా గ్రంథాలయంలో సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం భాగంలో ఆదివారం నాడు కంప్యూటర్ లో డ్రాయింగ్ నేర్పించడం మరియు చెస్ లౌడ్స్ గేమ్ లు అడిపించడం మరియు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ చెప్పించడం జరిగిందని గ్రంథాలయ అధికారి ఈ. మధు శేఖర్ తెలిపారు. మధు శేఖర్ తోపాటు,టీచర్ క ృష? ప్రియ మరియు 15 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.

## కళ్యాణం... కమనీయం

### పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం



కొత్తపల్లి: పల్లె వెలుగు మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో వెలసిన శివాలయంలో ఈశ్వరస్వామి తిరునాల్ల సందరరేగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కమణీయంగా జరిగింది. శనివారం అర్థరాత్రి 12:30 గంటల శుభముహుర్తాన శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం శాస్త్రోంగా ఆలయ పురోహితులు లాల్ బహదూర్ శాస్త్రీ, గ్రామ పురోహితుడు రామయ్యలు నిర్వహించారు. ముందుగా ఉత్సవ మూర్తులకు నూతన వస్త్రాలంకరణ చేసి, పూలమాలలు వేసి, పెండ్లి పీఠలపై వేయించింప చేశారు. పురోహితులు శుభముహుర్తాన వేధమంత్రోశరేణల నడుమ జీలకర్ర,బియ్యం కార్యక్రమం చేసిన తర్వాత మంగళ్యధారణ కార్యక్రమం చేయండంతో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా ముగిసింది. ఈ కల్యాణ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్థులు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## దరఖాస్తుకు గడువు పెంపు

నంద్యాల,మే 11.( పల్లె వెలుగు ) : మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఇచ్చే ఉచిత శిక్షణకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు గాను ప్రభుత్వం ఈనెల 15వ తేదీ వరకు గడువు పొడిగించిందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఓబులేసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ లో అర్హత పొందిన బీసీ, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. బొమ్మలసత్రం సమీపంలోని జిల్లా వెనుకబడిన తరగతుల సాధికారత అధికారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ భాగంగా అమరులైన జవాన్లకు మద్దతుగా 'జంగ్ ర్యాలీ'

**వందలాదిగ తరలివచ్చిన యువకులు**
**ఆపరేషన్ సింధూరితో యువకులు ఉత్సాహం**
**పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ యువకులు ఉద్రేకం చూసాం**
**అక్కినపల్లి మల్లారం నుండి కమలాపురం వరకు మోటార్ బైక్ ర్యాలీ**





ములుగు జిల్లా బ్యూరో: మే 11( పల్లె వెలుగు) మంగపేట మండలంలోని భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సైనికులకు మద్దుతుగా మండలంలోని 25 పంచాయతీలకు చెందిన సుమారు 5 వందల మంది రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మహిళా, గిరిజన, యువజన, కుల సంఘాలు ఆదివారం మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించి జాతీయ జండాలు పట్టుకుని 'జంగ్ ర్యాలీ' నిర్వహించారు. మండలంలోని అకినేపల్లి మల్లారం నుండి కమలాపురం వరకు సుమారు 5 వందలకు పైగా ద్విచక్రవాహనాలతో 25 పంచాయతీల గ్రామాల్లో తిరుగుతూ భారత సైనికులకు మద్దతుగా నినాదాలు చేస్తూ జాతీయ జండాలను చేతబూని భారత్ మాతాకి జై, జై శ్రీరాం, పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినదిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ద్విచక్ర వాహన ర్యాలీకి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతూ వారికి మద్దుతుగా గ్రామాల్లో పాల్గొంటూ సైనికులకు శౌర్యానికి జేజేలు పలికారు. అనంతరం కమలాపురం అంబేద్కర్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి 'ఆపరేషన్ సిందూర్' లో అసువులు బాసిన భారత వీర జవాన్లకు నివాళులర్పించారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారుల నిత్య పర్యవేక్షణ.

**కేసముద్రం, మే 11పల్లె వెలుగు** :మండలం లోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు నిత్య పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అన్నారం, తాళ్లపూసపల్లి, కల్వల, కోరుకొండపల్లి క్రాస్ రోడ్, మహామూద్ పట్నం, ధన్నసరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం మండల తహశీల్దార్ రాగం ఎర్రయ్య సందర్శించి అక్కడ ఉన్న రైతులకి, సెంటర్ ఇంచార్జిలకు పలు సూచనలు అందజేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

లారీల కొరత ఉండడం వలన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా తరలించుటకు రైతులతో మాట్లాడి ట్రాక్టర్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఆదివారం 15 లారీలు, 30 ట్రాక్టర్ లలో 6254 క్వింటాళ్ళ ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, మండలం లోని అన్ని కొనుగోలు కేంద్రాలలో కలిపి ఇప్పటి వరకు 53,851 క్వింటాళ్ళ ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు తహశీల్దార్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా ఈఓ పసుల వెంకటేశ్వర్లు రమాదేవి దంపతుల కుమారుడు రవితేజ చాముండేశ్వరిల వివాహం.



**ఆళ్లగడ్డ :-** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన రవితేజ చాముండేశ్వరిల వివాహం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రేడ్ ఓన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పసుల వెంకటేశ్వర్లు రమాదేవి దంపతుల కుమారుడు రవితేజ చాముండేశ్వరిల వివాహానికి పలువురు అధికారులు ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కళ్యాణ మండపాన్ని అత్యంత వైభవంగా తీర్చిదిద్ది ప్రక ృతిలోని పంచభూతాలు ఆశీర్వాచనాలు అందిస్తున్నాయా అన్న అనుభూతి కలిగేలా వివాహ మండపాన్ని చీర్చి దిద్దారు. వివాహ వేడుకకు హాజరైన అతిధులు నిండు నూరేళ్లు ఆదర్శ దంపతులుగా పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని బంధుమిత్రులు నిండు మనసుతో ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికి పలు రకాల రుచికరమైన వంటలు వడ్డించి ఈవో వెంకటేశ్వర్లు గారు ఆతిథ్యం కల్పించి అభిమానాన్ని చాటుకున్నారు.

## అటు నుంచి తూటా వస్తే, ఇటు నుంచి బాంబు వెళ్లాలి!: ఆర్మీకి స్పష్టం చేసిన మోదీ!



సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించేది లేదని, వారి కాల్పులకు దీటైన జవాబు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాయుధ బలగాలకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. 'తూటాకు తూటానే సమాధానం' అనే రీతిలో ప్రతిస్పందన ఉండాలని స్పష్టం చేసినట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ తన కథనంలో పేర్కొంది. ఏఎన్ఐ కథనం ప్రకారం... "అక్కడి నుంచి ఒక తూటా పేలితే, ఇక్కడి నుంచి బాంబు వెళ్లాలి. సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాకిస్థాన్ సైన్యం కాల్పులకు తెగబడితే, భారత బలగాలు మిస్సైళ్లతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలి. వారు కాల్పులు ప్రారంభిస్తే, మనం రెట్టింపు స్థాయిలో కాల్పులు జరపాలి. వారు దాడి చేస్తే, మనం మరింత శక్తివంతంగా ప్రతిదాడి చేయాలి" అని ప్రధాని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ ఆదేశాలతో భారత సాయుధ బలగాలు సరిహద్దుల్లో ఎలాంటి దుస్సాహసానికైనా దీటుగా బదులిచ్చేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నాయి. పీఓకేపై భారత్ వైఖరి, ఆపరేషన్ సింధూర్ కొనసాగింపు వంటి పరిణామాలు పాకిస్థాన్‌కు స్పష్టమైన సందేశాన్ని పంపుతున్నాయి.

## పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో : మే 11 ( పల్లె వెలుగు )** ఆదివారం ములుగు మండలం లోని పలు గ్రామాలలో జరిగిన వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ములుగు మండలం లోని వేంకటేశ్వర్ల పల్లి గ్రామానికి భూక్యా విజయ సదన్ లాల్ కుమారుడి రిసెప్షన్ కు హాజరు మల్లంపల్లి మండలం భూపాల్ నగర్ (పందికుంట) గ్రామానికి చెందిన రుద్రోజు వినోద వెంకటాచారి కూతురి వివాహానికి హాజరు- ములుగు మండలం సర్వపూర్ గ్రామం జగ్గన్న గూడేనికి చెందిన గుమ్మడి మారయ్య కుమారుడి వివాహానికి ములుగు మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన తాటి కవిత సంపత్ ల కూతురి వివాహానికి హాజరు అలాగే తాడ్వాయి మండల కేంద్రానికి గోవిందరావుపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి కుమారుడి దొంతి ఫంక్షన్ కు హాజరై ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## భాదిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో : మే 11 (పల్లె వెలుగు )** ఆదివారం ములుగు మండలం పందికుంట (భూపాల్ నగర్ ) కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ యాదగిరి తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల కోమల్ రెడ్డి అనారోగ్యం తో బాధపడుతుండగా వారిని పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు ములుగు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రావు తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించిన 2007 బ్యాచ్





**పాఠశాల అభివృద్ధికి 20 వేల రూపాయలు గ్రూప్ తరుపున శ్రీనివాసులు అనే విద్యార్థి 10 వేలు సహాయం. ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ లో ఊరేగించారు**

**రుద్రవరం ప్రతినిధి మే 11 పల్లె వెలుగు :** కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 నుండి 2007 వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని మే 11న అత్యంత ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాన అతిథులుగా పాల్గొన్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు. పడమటి వీధిలోని ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి స్కూల్ వరకు వీరిని టపాకాయలు, డ్రమ్స్ మధ్య, అలంకరించిన ట్రాక్టర్ ట్రాలీలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. స్కూల్ గేట్ వద్ద పూల వర్షంతో స్వాగతం పలికారు. అనంతరం వేదికపైకి ఆహ్వానించి, ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేస్తూ ముచ్చటైన స్మ ృతులను పంచుకున్నారు. సమ్మేళనంలో ఆడపడుచులుగా భావించిన తోటి విద్యార్థినులకు చీరెలు, అబ్బాయిలకు టీషర్టులు, అందరికీ గుర్తుగా షీల్డ్ మరియు బ్యాగ్ బహుకరించారు. పూర్వ విద్యార్థులు స్కూల్ స్థాపనకు స్థలాన్ని విరాళంగా ఇచ్చిన ఆర్యవైశ్య పెద్దల దాత ృత్వాన్ని హ ృదయపూర్వకంగా స్మరించారు. ప్రస్తుత హెడ్‌మాస్టర్ శ్రీ సుబ్బారాయుడు సార్ గారి సహకారంతో పాఠశాలలో అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడారు. అలాగే వారితో పాటు చదువుకొని మరణించిన వారిని గుర్తు చేసుకొని వారి ఫోటోలను బ్యానర్ గా ముద్రించి వారికి సంతాపం తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పాఠశాల జ్ఞాపకాలను పునర్జీవింపజేస్తూ, అందరినీ ఒక్కటిగా కలిపిన సందర్భంగా నిలిచింది.

# మరణించిన వారి అవయవదానంతో చిరంజీవులుగా జీవిస్తారు.


**దేహదానం వైద్య విద్యార్థులకు పరిశోధనా గ్రంథం లాంటిది. తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్.**



**కేసముద్రం, మే 11పల్లె వెలుగు :** కామ్రేడ్ మండల అరుణశ్రీ జీవితం వ ృధాగా పోలేదని మరణానంతరం మానుకోట మెడికల్ కాలేజీకి చేసిన దేహదానం ద్వారా భవిష్యత్ వైద్య విద్యార్థులకు పరిశోధన గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ప్రస్తుతం ఉన్న ఉరుకు పరుగుల జీవితంలో అవయవ దానం, దేహదానం, అత్యున్నతమైన దానమని, మానవత్వంతో అమర త్వం, మరణానంతర జీవం లభించి చిరంజీవిగా జీవించే అవకాశం ఉంటుందని డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇటీవల మరణించిన వామపక్ష నాయకులు మండల వెంకన్న సతీమణి మండల అరుణశ్రీ దేహాన్ని వైద్య కళాశాలకు దానం చేశారు. ఆదివారం కామ్రేడ్ అరుణశ్రీ దశదిన కర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో డాక్టర్ అశోక్ పాల్గొని ప్రభుత్వ మెడికల్ కళాశాల, తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం వారు అందజేసిన దేహదాన ప్రశంస పత్రాన్ని అరుణశ్రీ భర్త మండల వెంకన్న, కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, సుశీల, అల్లుండ్లు డాక్టర్ నీతి ప్రసాద్, ప్రహ్లాదుల సమక్షంలో అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ భారత దేశంలో 12 లక్షల మంది అంధులలో ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేని చేదు నిజాన్ని గ్రహించి తన వంతు సహకారం అందించిన అరుణశ్రీ త్యాగం మానుకోట ప్రజలకు స్ఫూర్తిదాయకమని, బాధా త ృప్త హ ృదయంతో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ పరకాల రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేత మైస శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల 'అపూర్వ' సమ్మేళనం.

**కేసముద్రం, మే 11పల్లె వెలుగు :** పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామంలో క ృషి విద్యానికేతన్ హైస్కూల్ కి చెందిన 2006-07 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు క ృషి గాయత్రి పాఠశాలలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు హెచ్ఎం మోడెం రవీందర్ గౌడ్, చందా గోపి, శ్రీనివాస్, రవికుమార్, భాస్కర్, తుంపిల్ల రవీందర్, కుమారస్వామి లను శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. ఆటపాటలతో సందడి చేస్తూ ఆనందగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేణుమాధవ్, సతీష్, సల్మాన్ ఖాన్, ప్రవీణ్, మనోహర్, రజిని, భవాని, కల్పన, సుప్రజ, కిరణ్మయి, సురేందర్, రమేష్, స్వర?లత, విజయ్, యాక లక్ష్మి, రవి, అశోక్, సురేష్, రంజిత్, నవీన్, సురేష్, స్వప్న, రత్నకుమారి, సుష్మ, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





## అధికార లాంఛనాల మధ్య మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి పార్థీవదేహాన్ని స్వయంగా మోసిన మంత్రి లోకేష్, దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలన వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులు

**గోరంట్ల, చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియల్లో ఆదివారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మరియు రాష్ట్ర మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. కళ్లితండాలోని నివాసం వద్ద మురళీ నాయక్ భౌతికకాయాన్ని సందర్శించి అశ్రు నివాళులు అర్పించారు. మురళీనాయక్ పార్థీవదేహంపై పుష్పగుచ్ఛరే ఉంచి సెల్యూట్ చేశారు. అనంతరం అగ్నివీర్ మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని డిప్యూటీ సీఎం, ఐటి శాఖ మంత్రి వర్యులు వారిని ఓదార్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటాం క్యాబినెట్లో చర్చించి మురళీనాయక్ కుటుంబానికి ఐదెకరాల పొలంతో పాటు మరో 300 గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. మురళీనాయక్ పార్థివదేహానికి నివాళు లర్పించడానికి కళ్లితండాకు వచ్చిన పవన్ మురళీనాయక్ కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. మురళీ కుటుంబానికి ఎలాంటి సాయం కావాలన్నా తమ మూడు పార్టీలు సిద్ధంగా ఉంటాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. మురళీనాయక్ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానని పవన్ ఆకాంక్షించారు.మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?, మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. అనంతరం ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో మురళీనాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర?యించినట్లు ఈ సందరరేగా తెలిపారు. అంతేకాకుండా మురళీనాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర?యించినట్లు లోకేశ్ అన్నారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు కళ్లితండాను మురళీనాయక్ తండాగా మారుస్తామని లోకేశ్ పేర్కొన్నారు. చిన్న వయసులో మురళీనాయక్ మ ృతి బాధాకరమని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.స్వగ్రామంలో వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి అంతకు మునుపు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ మురళీ నాయక్ స్నేహితులు, బంధువులను పరామర్శించారు. యుద్ధానికి ముందు వీరజవాన్ మురళీ నాయక్ బంధువు, స్నేహితుడు రాజశేఖర్ తో జరిపిన వాట్సాప్ చాట్ ను మంత్రి పరిశీలించారు. మురళీనాయక్ జ్ఞాపకాలను ఈ సందరరేగా బంధువులు పంచుకున్నారు. వీరజవాన్ మురళీ నాయక్ కు జై, భారత్ మాతాకి జై, వందేమాతరం అంటూ ప్రజలు, స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వీరజవాన్ మురళీ నాయక్ పార్థీవదేహాన్ని మోసిన మంత్రి లోకేష్లి వీరజవాన్ మురళీ నాయక్ అంతిమ యాత్రలో పాల్గొన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. మురళీ నాయక్ పార్థీవదేహాన్ని స్వయంగా మోసారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలను పూర్తిచేశారు. అంతకుముందు ఉదయం నుంచి వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల ఏర్పాట్లను మంత్రి లోకేష్ దుగ్గరుండి పర్యవేక్షించారు. అధికారులతో మాట్లాడి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర హెూం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పుట్టపర్తి పల్లె సింధూరారెడ్డి, మడకశిర ఎంఎస్ రాజు, కదిరి కందికుంట వెంకటప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పి వి రత్న, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి లోకేష్





## భౌతికకాయాన్ని సందర్శించి అశ్రు నివాళి పార్థీవదేవం వద్ద అంజలి ఘటించి సెల్యూట్ చేసిన మంత్రి లోకేష్ తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి లోకేష్ అధికార లాంఛనాల మధ్య మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి పార్థీవదేహాన్ని స్వయంగా మోసిన మంత్రి లోకేష్, దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలన

**పుట్టపర్తి చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. కళ్లితండాలోని నివాసం వద్ద మురళీ నాయక్ భౌతికకాయాన్ని సందర్శించి అశ్రు నివాళులు అర్పించారు. మురళీనాయక్ పార్థీవదేహంపై పుష్పగుచ్ఛరే ఉంచి సెల్యూట్ చేశారు. అనంతరం అగ్నివీర్ మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. మురళీ నాయక్ స్నేహితులు, బంధువులను పరామర్శించారు. యుద్ధానికి ముందు వీరజవాన్ మురళీ నాయక్ బంధువు, స్నేహితుడు రాజశేఖర్ తో జరిపిన వాట్సాప్ చాట్ ను మంత్రి పరిశీలించారు. మురళీనాయక్ జ్ఞాపకాలను ఈ సందరరేగా బంధువులు పంచుకున్నారు. వీరజవాన్ మురళీ నాయక్ కు జై, భారత్ మాతాకి జై, వందేమాతరం అంటూ ప్రజలు, స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అగ్నివీర్ మురళీ నాయక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు భారీసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

**వీరజవాన్ మురళీ నాయక్ పార్థీవదేహాన్ని మోసిన మంత్రి లోకేష్** వీరజవాన్ మురళీ నాయక్ అంతిమ యాత్రలో పాల్గొన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. మురళీ నాయక్ పార్థీవదేహాన్ని స్వయంగా మోసారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలను పూర్తిచేశారు. అంతకుముందు ఉదయం నుంచి వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల ఏర్పాట్లను మంత్రి లోకేష్ దుగ్గరుండి పర్యవేక్షించారు. అధికారులతో మాట్లాడి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సవిత, సత్యకుమార్ యాదవ్, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, జేసీ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## జేడీ వాన్స్ ఫోన్ కాల్... క్లారిటీ ఇచ్చిన ప్రధాని మోదీ

భారత్, పాకిస్థాన్ మధ్య సోమవారం జరగనున్న కాల్పుల విరమణ చర్చలకు కొన్ని గంటల ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల (యూఎస్ఏ) ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆరా తీసినట్లు సమాచారం. ఈ సంభాషణ, రేపటి చర్చల ప్రాముఖ్యతను మరింత పెంచింది.

ఈ సందరరేగా ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ భద్రత విషయంలో భారత వైఖరిని జేడీ వాన్స్‌కు నిక్కచ్చిగా తెలియజేశారు. పాకిస్థాన్ వైపు నుంచి ఏదైనా దుందుడుకు చర్య చేపడితే, అందుకు తగిన రీతిలో ప్రతిస్పందించడానికి భారత్ వెనుకాడబోదని ఆయన స్పష్టం చేశారు. తమ సంయమనాన్ని బలహీనతగా పరిగణించవద్దని, దేశ సార్వభౌమత్వం, భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని మోదీ పేర్కొన్నట్లు తెలిసింది. ముఖ్యంగా, ఉగ్రవాదం విషయంలో భారత్ ఏమాత్రం ఉపేక్షించబోదని ఆయన తేల్చిచెప్పారు. గతంలో కూడా, కశ్మీర్ అంశంపై, ప్రత్యేకించి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) విషయంలో ప్రధాని మోదీ తమ ప్రభుత్వ వైఖరిని అనేకసార్లు స్పష్టం చేశారు. పీఓకే పూర్తిగా భారతదేశ అంతరాగేమని, ఈ విషయంలో ఎలాంటి చర్చలకు తావులేదని, ఎవరి మధ్యవర్తిత్వం కూడా అవసరం లేదని అమెరికాకు పరోక్షంగా సూచించారు. పీఓకేను శాంతియుతంగా భారత్‌కు అప్పగించడం ఒక్కటే పాకిస్థాన్ ముందున్న మార్గమని మోదీ గతంలోనే ద ృఢంగా ప్రకటించిన విషయం విదితమే.

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో, ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ప్రకటించడం గమనార్హం. ఈ పరిణామాల అనంతరం కూడా, పాకిస్థాన్ నుంచి ఎలాంటి దుశ్చర్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్'ను కొనసాగించనున్నట్లు స్పష్టం చేసింది. సరిహద్దుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా, వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని భారత ప్రభుత్వం సంకేతాలు పంపింది.

# కంది సుమన్ కుటుంబానికి మిత్రులు, కుటుంబాల అండ.

## సుమన్ కూతుర్లకు లక్షా డెబ్బై ఐదు వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్లు అందజేత.



**కేసముద్రం, మే 11పల్లె వెలుగు** అనారోగ్యంతో ఇటీవల మ ృతి చెందిన బాధిత కుటుంబానికి గ్రామస్తులు, మిత్రులు తమ దాత ృత్వంతో అండగా నిలిచారు. మండలం లోని ఉప్పరపల్లి గ్రామానికి కంది సుమన్ ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందాడు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన సుమన్ ఇద్దరి కుమార్తెలు నైతిక ప్రహస్తిని, చతుర్వేని పేర్ల మీద రూ.3 లక్షల 50 వేలతో రెండు బాండ్లను ఆదివారం సుమన్ తల్లి రమణమ్మ, భార్య రాధిక కు అందజేశారు. గ్రామంలోని బడి వాడ వాసులు రూ.67 వేలు, వీరన్న గుడి బజార్ వారు రూ.18 వేల 500, సుమన్ పదవ తరగతి మిత్రులు రూ.60 వేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ 30 వేలు, ఇంటర్మీడియట్ మిత్రులు, వివిధ శాఖల మిత్రులు కలిసి మొత్తం రూ.3 లక్షల 50 వేలలో ఇద్దరికీ రూ లక్షా డెబ్బై ఐదు వేలతో ఫిక్స్ డిపాజిట్లు చేసి ఆదివారం అందజేశారు. తమ కుటుంబానికి సహాయం అందించిన గ్రామస్తులకు, సుమన్ మిత్రులకు సుమన్ కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలు తెలిపారు.

## అట్టహాసంగాపొలిమేర క ృషా?రెడ్డి ఇంటినుండి పెద్దమ్మ తల్లికి బయలుదేరిన ముడుపు



**దొర్నిపాడు మే 11 పల్లె వెలుగు )** నంద్యాల జిల్లా దొర్నిపాడుమండల పరిధిలో ని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామం లో వెలిసిన మూల పెద్దమ్మ తల్లి కిజూన్ నెల8,9,10 తేదీలలోజరిగే దేవర సందరరేగా పొలిమేర రెడ్డి కర్నాటి క ృష? రెడ్డి ఇంటి నుండి అట్టహాసంగా ముడుపుడు తీసుకొని వచ్చి ఆదివారం ముడుపుకట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు. తలారి శ్రీనివాసులు, మిద్దె శంకరయ్య,, మిద్దె చిన్నన్న, కంప మల్ల పెద్దన్న లు తెలిపారు. ఇది తర తరాలుగా వస్తున్న ఆచారం అన్నారు. అట్ట హాసంగా జరిగిన ముడుపుకార్యక్రమం లో టీడీపీ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి, భూమా బ్రాహ్మానంద రెడ్డి, భూమా వీర బద్ర రెడ్డి, భూమా రమేష్ రెడ్డి, అభిలాష్ రెడ్డి,భూమా సందీప్ రెడ్డి భూమా సంతోష్ రెడ్డి ఎరువ ప్రసాద్ రెడ్డి, నరేద్దుల మహేశ్వర్ రెడ్డి, కర్నాటి క ృష? రెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ మిద్దె బాలయ్య గ్రామ ఉపసర్పంచి హరి గ్రామ పెద్దలు మద్దిలేటి స్వామి, అబ్దుల్ రహిమాన్ సుబ్బారెడ్డి,అంజి, హరి, వాసు బాబు, రామ సుబ్బయ్య, టిడిపి మైనార్టీ నాయకుడు యూసుఫ్, గ్రామ ప్రజలుపెద్ద సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) వికేంద్రీకరణ

**సోమవారం (12 తేదీనుండి ప్రజాఫిర్యాదుల స్వీకరణ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో అమలు**

**జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి.**



**ఏలూరు, చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) 12.5.2025 సోమవారం జిల్లా స్థాయితో పాటు మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కె, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారులి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్ )" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండలకార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## పీవోకే మాదే... అప్పగించడం తప్ప పాక్ కు మరో మార్గం లేదు: ప్రధాని మోదీ

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) విషయంలో భారత వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి కుండబద్దలు కొట్టారు. పీవోకేను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన సోమవారం ఢిల్లీలో స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో చర్చలు జరగనున్న తరుణంలో, ఒకరోజు ముందే ఈ అంశంపై తమ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండబోదని ప్రపంచానికి తేల్చిచెప్పారు. కశ్మీర్ విషయంలో భారత్ ద ృఢంగా ఉందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవంలు ప్రారంభం..





## కార్యనిర్వహణ అధికారి రామలింగారెడ్డి..

**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా గడివేములలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలు ఆదివారం నుండి ప్రారంభమై భక్తాదులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆలయ కార్యనిర్వణ అధికారి రామలింగారెడ్డి తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 11వ తేదీ వైశాఖ శుద్ధ చతుర్దశి ఆదివారం నుండి , వైశాఖ బహుళ పాడ్యమి 14 తేదీ వరకు వివిధ కార్యక్రమాల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారము సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమై గ్రామ పెద్దలు,ఆధ్వర్యంలో స్వామివారి ఆలయం నుండి పుట్టమన్ను కొరకు మేళతాళాలతో బయలుదేరి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి పుట్టమన్ను సేకరణ తీసుకురావడం జరిగినది, గ్రామంలో ఈ కార్యక్రమము మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు, ఇందులో ఆదివారం రోజు జరుగు కార్యక్రమాల గురించి విశ్వక్ సేనపూజ, వాసుదేవ పుణ్య ఆ వచనం, రక్షబంధం, అంకురార్పణ, కలశ స్థాపన, మహా మహా లింగాహారతి, తీర్థ ప్రసాద వితరణ, ఆదివారం నాడు నిర్వహిస్తారు. 12 /5 /25 న వైశాఖ పూరి?మ సోమవారము విశాఖనక్షత్రం రోజు జరుగు కార్యక్రమాలు ఉదయం 7 గంటల 30 నిమిషాలకు మేళతాళాలతో కోట చెన్నకేశవస్వామి నుండి పేట చెన్నకేశవ స్వామి వరకు పల్లకి సేవలో ఊరేగింపు ఉంటుంది,10 :10 నిమిషాల నుండి అఖిలాండ బ్రహ్మాండ కోటి బ్రహ్మాండ నాయకుని శ్రీ దేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణము జరుగును,తదనంతరము ఒంటిగంట సమయంలో భక్తాదులకు ఆలయ( గడివేముల గ్రామ పెద్దల) కమిటీ వారి తరపున భోజనం కార్యక్రమాలు నిర్వహిస్తారు, సాయంకాలం 6 గంటల నుండి మహళ భక్తుల చేత పుష్పార్చన రాత్రి భరతనాట్యం కార్యక్రమము కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు,13/5/25 వైశాఖ బహుళ పాడ్యమి. ఉదయం 8 గంటలకు మహా దర్శన యోగం అనంతరము మహిళా కచేరి కోలాటం మరియు పూర? హుతి, సాయంకాలము మహా కుంభ జిల్లా సంప్రోక్షణ, అనంతరము అత్యంత వైభవంగా రథోత్సవం, 14 తేదీన పారువేట గ్రామోత్సవము నిర్వహిస్తారుఅని ఆలయ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల వేడుకలకు ప్రత్యక్షంగా పరోక్షంగా విరాళాలు అందించిన వారందరికీ కూడా వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడివేముల గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు మహిళలు విరివిరిగా పాల్గొని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.



## నామినేటెడ్ పదవుల్లో జనసేనకు మొండి చేయి

**బనగానపల్లె మే 11 పల్లె వెలుగు** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలో కూటమి ప్రభుత్వము భర్తీ చేస్తున్న నామినేటెడ్ పదవుల్లో జనసేనకు మొండిచేయి ఎదురైందని జనసేన పార్టీ సభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు వాపోతున్నారు. కోవెలకుంట మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఎస్సీ స్థానానికి రిజర్వుగా జనసేన పార్టీకి సంబంధించిన కోయిలకుంట్ల మండల స్థాయి నాయకులు ఈమధ్య కాలంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వద్దకు పోయి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని తమ పార్టీ అభ్యర్థికి ఇవ్వాలని ఆయనను కోరారు అయితే చైర్మన్ పదవి ఇచ్చేందుకు ఆయన కాదన్నట్లు సమాచారం. కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎస్సీ లోనే తమ పార్టీకి చెందిన అభ్యర్థుల్లోని వారిని నియమిస్తానని మంత్రి అన్నట్లు సమాచారం.కనీసం వైస్ చైర్మన్ పదవి అయిన తమ పార్టీ అభ్యర్థికి ఇవ్వాలని కోరగా ఆయన ససే మీరా అన్నట్లు సమాచారం. గత వైసీపీ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేసినప్పుడు కోవెలకుంటలో జనసేన పార్టీ కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి దీక్షలో కూడా పాల్గొన్నారు. 2024 ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొని తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేశారు అయితే జనసేన పార్టీకి నియోజకవర్గంలో ఏ నామినేటెడ్ పోస్టులు ఇవ్వకపోవడంతో జనసేనకు ఇక్కడ స్థానం లేదని వారు వాపోతున్నట్లు సమాచారం.

# పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం మే 11( పల్లె వెలుగు )**లోకకల్యాణంకోసం దేవస్థానం (11.05.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించబడుతుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.



# అమరవీరుడా!ఇక సెలవు

## మురళి నాయక్ తాండగా మారుస్తాం

**సత్యసాయి జిల్లా: చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు**
అమరవీరుడు మురళి నాయక్ అంత్యక్రియలు ఆదివారం ఉదయం పూర్తయ్యాయి,సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాలో ప్రభుత్వ అధికారుల వాంఛనాలతో వీరజవాను మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. మురళీనాయక్ కుటుంబం వద్దకు మంత్రులు పవన్, లోకేశ్, సవిత, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఇతర ప్రముఖులంతా హాజరయ్యారు. వీరజవాన్ మురళీనా యక్కు నివాళు లర్పించారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు.

**మురళీనాయక్ తండాగా మారుస్తాం** మురళీనాయక్ కుటుంబా నికి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. మురళీనాయక్ పార్థివదే హానికి నివాళులర్పించ డానికి వచ్చిన మంత్రి లోకేశ్, మురళి నాయక్, కుటుంబానికి అండగా ఉంటా మని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అదే విధంగా జిల్లాలో మురళీనాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర?యించి నట్లు ఈ సందరరేగా తెలిపారు. అంతేకాకుండా మురళీ నాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల ని నిర?యించి నట్లు లోకేశ్ అన్నారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు కల్లితండాను మురళీనా యక్ తండాగా మారుస్తామని లోకేశ్ పేర్కొన్నారు. చిన్న వయ సులో మురళీనాయక్ మృతి బాధాకరమని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.



## ఉత్తమ ఫలితాలకు కేరాఫ్ చల్లపల్లి హైస్కూల్...!!!

**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి మే 11** శ్రీ చల్లపల్లి హైస్కూల్ ఉత్తమ ఫలితాలకు కేరాఫ్ గా నిలుస్తుంది. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర?త సాధించి కె . సుజనిత 591/600, సి. శ్రీలాక్షిణి 591/600, వి .నాగ బ్రహ్మానందరెడ్డి 589 /600 జమ్మలమడుగు టౌన్ టాపర్ గా నిలిచారు. 500 మార్కులకు పైగా 48 మంది విద్యార్థులు సాధించారని, 67/67 పాసయ్యారని ఉపాధ్యాయులు సమిష్టిగా అవిరాల కృషితో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరికీ ఆదర్శంగా ఆదర్శ పాఠశాలగా నిలుస్తుంది. ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించారని శ్రీ చల్లపల్లి హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీ చల్లపల్లి జయతిమ్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, శ్రీ చల్లపల్లి రమేష్ రెడ్డి, ఓ పత్రిక ప్రకటనలు తెలిపారు. చల్లపల్లి స్కూల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం (2025u2026) కార్పొరేట్ స్కూలుకు వేరే ఎక్కడికి వెళ్లనవసరం లేకుండా మన జమ్మలమడుగు లోనే బాల బాలికలకు వేరువేరుగా హాస్టల్ వసతి మరియు సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణ, విద్యా బోధనకి డిజిటల్ బోర్డ్స్ , 20 సంవత్సరంలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే మ్యాస్, ఫిజిక్స్ కెమిస్ట్రీ ,బయాలజీ ,విద్యా బోధన , గ్రాండ్ లాంచింగ్ 2025 - 2026 చల్లపల్లి ఐఐటీ - నీట్ అకాడమీ , నర్సరీ నుండి 10 వరకు ఇంగ్లీష్ మీడియం కలదు అన్నారు. మరియు బస్సు సౌకర్యం,హాస్టల్ వసతి, త్రాగడానికి మినరల్ వాటర్, ప్రశాంత వాతావరణంలో ఇంటిని మరిపించే విశాలమైన హాస్టల్ భవనం, ప్లేగ్రౌండ్ ,ఐఐటీ , నీట్,స్పెషల్ ఫోకస్ చేయబడునన్నారు, వైపే తరగతులు జూన్ 12 నుండి ప్రారంభం మగును కనుక ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్స్ మొదలయ్యాయని లిమిటెడ్ సీట్స్ త్వరపడాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్.99482 38784, 98664 69646. సంప్రదించాలన్నారు.

## మెగా మెడికల్ క్యాంప్ సురక్ష మల్టీస్పెషల్టి హాస్పిటల్




**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 11** ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రముఖ వైద్యులు డా.పాలగిరి కిరణ్ కుమార్ రెడ్డి గారి సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ పార్క్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు ను ప్రారంభించిన మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్ ,వైయస్ఆర్సీపీ నాయకులు మార్తల గురివి రెడ్డి మరియు వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

## పూర్వపు (1999-2000) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమం



**చాగలమరి. మే 11 . పల్లె వెలుగు )**:చాగలమరి పట్టణంలోని ఆర్. సి. యం ఉన్నత పాఠశాల నందు ఆదివారం నాడు 1999-2000 బ్యాచ్ పదవ తరగతి పూర్తి అయి 25 సంవత్సరాలు పూర్తయిన సందరరేగా పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల నందు విద్యార్థులకు విద్యను బోధించినటువంటి బొడ్డు భాస్కర్ రెడ్డి, సుందరయ్య, మౌలాలి, అంతోనమ్మ, చంద్రశేఖర్, రాజకుమార్, జోజి రెడ్డి, మరియు చంద్రశేఖర్ రెడ్డి గురువులందరినీ కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించి అందరికీ మెమెండో ఇచ్చి, పూలమాలవేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా ఒక్కొక్కరు పరిచయంగా తాను ఏ ప్రాంతం వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు అనే విషయాలు ఒకరికొకరు తెలియపరచుకొని జీవితంలో అన్నిటికంటే స్నేహమే చాలా గొప్పదని విలువైనదని ఆ బ్యాచ్ లో చర్చిలకు ఫాదర్లుగా ఎంపికైన సుబ్బన్న (బాలరాజు ), మార్టిన్ వారి యొక్క ఉపన్యాసాలతో అందరికీ తెలియజేయడం జరిగింది. మరికొందరు ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలు, మరి కొందరు వ్యాపారాలు నిర్వహిస్తూ జీవితంలో స్థిరపడ్డామని అందరూ కూడా ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. మనోహర్ మిమిక్రీ తో అందరినీ ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ కూడా మధ్యాహ్నం వెజ్ అండ్ నాన్ వెజ్ భోజనాలు ఏర్పాటు చేసి కూల్ డ్రింకులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ% అనేది నిర్వహించడానికి ఆలోచించి అందరు కూడా కలిసేటట్టుగా కృషి చేసిన వారందరినీ కూడా తోటి మిత్రులందరికీ కూడా శాలువాతో సన్మానించడం జరిగింది. చివరగా అందరూ కూడా కేక్ కట్ చేసి పంచుకోవడం జరిగింది. తర్వాత ఇంకో ఐదు సంవత్సరాల కు అనగా 2030 లో మళ్లీ ఒకసారి ఇదే బ్యాచ్ కు చెందినటువంటి తాము అందరూ కూడా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరై, ఇంకా గొప్పగా నిర్వహిస్తామని వారు తెలియజేయడం జరిగింది.

## వైస్సార్సీపీ ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకోవాలి.

**రాయచోటి పల్లె వెలుగు ప్రతినిధి మే 11** నారా లోకేష్ గారు తన సొంత డబ్బుతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణి చేసారు. వైసీపీ లాగా ప్రభుత్వ ధనంతో పార్టీ రంగులు, సొంత పేర్లు పెట్టుకునే నీచ బుద్ధి మా ప్రభుత్వానికి లేదు. ఐటీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జి.నాగేంద్ర నాయుడు. ప్రభుత్వ సొమ్ముతో కుట్టుమిషన్లను కొని పసుపు రంగు వేసి అందిస్తున్నారంటూ నారా లోకేష్ గారిపై వైస్సార్సీపీ చేసిన వ్యాఖ్యలను ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.నాగేంద్ర నాయుడు తీవ్రంగా ఖండిచారు. నారా లోకేష్ గారు తన సొంత డబ్బుతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, మరియు కుట్టు మిషన్లు, టైలరింగ్ మెటీరియల్ తన సొంత డబ్బుతోనే పంపిణీ చేసారు అని తెలియచేసారు. నారా లోకేష్ గారు తన సొంత సొమ్ము కాబట్టే శుభానికి సంకేతమైన పసుపు రంగు మిషన్లు ఇచ్చారు. వైసీపీ లాగా ప్రభుత్వ ధనంతో పార్టీ రంగులు, సొంత పేర్లు పెట్టుకునే నీచ బుద్ధి మా ప్రభుత్వానికి లేదు అని వైసీపీ పై మండిపడ్డారు. వైస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ఆ సమయంలో నారా లోకేష్ గారు, మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర?యించుకొని, మహిళలు, చేనేతలు, స్వర?కారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించారు. వీటన్నింటికీ నారా లోకేష్ గారు తన సొంత నిధులు వెచ్చించారు. కుల,మత అంతరాలు పాటించకుండా...తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశారు. మంగళగిరి లో స్త్రీ శక్తి కేంద్రం 2022,జూన్20 ప్రారంభించారు. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచుల్లో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేసారు. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023, ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. అక్కడ 17 బ్యాచుల్లో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా తన సొంత నిధులతో నారా లోకేష్ గారు అందజేశారు. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచుల్లో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ నారా లోకేష్ గారు తన సొంత నిధులతో మిషన్లు పంపిణీ చేశారు. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశారు. ఇవన్నీ నారా లోకేష్ గారి జేబులోంచి తీసిన డబ్బులు, నారా లోకేష్ గారి ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే...శుభానికి సంకేతమైన తెలుగు దేశం పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు జగన్ పార్టీ రంగులు, జగన్ పేర్లు పెట్టుకోవాలనే యావ తెలుగు దేశం పార్టీకి లేదు అని అన్నారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర నాయుకులు చింతం వెంకట శివారెడ్డి, రాజంపేట పార్లమెంట్ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గుడి చెన్నకృష? రెడ్డి, పులుకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి తదితరులు పాల్గున్నారు.



## సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం మే 11పల్లె వెలుగు** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళా రాధన కార్యక్రమంలో భాగంగా) (11.05.2025) అండాళ్ కూచి పూడి నాట్యాలయ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మూషికవాహన, తాండవన ృత్యకరి, నమశివాయతే, జతిస్వరం, శివతాండవం తదితర గీతాలకు లహరి, భూమిశ్రీ, భవానీ, విశిష్ట తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



# గిరిజన వీర సైనికా.. మా గుండెల్లోనే ఉంటావిక





## మురళి నాయక్ త్యాగం దేశానికి స్ఫూర్తి.. దేశం కోసం దేశంతోనే మురళి నాయక్ వీరమరణం ..

నంద్యాల ప్రతినిధి. మే 11 . పల్లె వెలుగు ):గిరిజన వీర మురళికి గిరిజన నేతలు ఘన నివాళి అర్పించిన గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, వైయస్సార్సీపి ఎస్టీ సెల్ జోనల్ ఇన్చార్జి బిలావత్ శంకర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాల నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుంకన్న, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి నారాయణ, రిటైర్డ్ ఉద్యోగి హత్తి నాయక్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమ ృత రాజు మరియు గిరిజన సంఘాల నేతలు పాక్ ముష్కరుల దాడిలో మరణించిన వీర గిరిజన జవాన్ మురళి నాయక్ మా గుండెలోనే ఉంటావీక, భారత్ పాకిస్తాన్ యుద్ధంలో అమరుడైన వీర గిరిజనుడికి నివాళులు అర్పించిన గిరిజన నేతలు.ఆదివారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో గిరిజన సంఘాల నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ యుద్ధంలో మురళి నాయక్ పోరాటం తెగున, త్యాగం దేశంలోని ప్రతి పౌరుడికి సూార్తీనిస్తుందన్నారు. మన దేశ ప్రజలు, మన కుటుంబం బాగుండాలని మనకోసం పోరాటం చేసి వారి కుటుంబానికి దూరమయ్యాడు ఇవాళ మన గిరిజనుడు. 1971 తర్వాత 2025 మళ్లీ పాక్ భారత్ మధ్య యుద్ధం జరిగిందన్నారు. దేశ ప్రజలు బాగుండాలని సైన్యంతో వెళ్లి మన కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహోనీయుడు మురళి నాయక్. ఎవరు ఎంత చెప్పినా నేను దేశం కోసం పోరాటం చేయాల్సిందేనని ధైర్యంగా ముందుకెళ్లిన మొట్టమొదటి వ్యక్తి మురళి నాయక్ అని గుర్తు చేశారు. ఆయన త్యాగం దేశానికి సూార్తీ దయకమని చెప్పుకొచ్చారు.దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని వారిని అండగా ఉండాలని ప్రభుత్వాలను కోరారు. అనంతరం మురళి నాయక్ అమర్ హై, జోహార్ అంటూ నినాదాలు చేసి నివాళులు అర్పించారు.

## శాంతిరాం మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ఆళ్లగడ్డ ప్రతినిధి. మే 11 . పల్లె వెలుగు ):మదర్స్ డే సందర్భంగా శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ వైద్యులు ఆళ్లగడ్డ నగర కెవి సుబ్బారెడ్డి కాలేజ్ నందు ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ ఉషా రాణి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథిగాభూమా విఖ్యాతి పాల్గొన్నారు .ఈ వైద్య శిబిరం నందు దాదాపు 200 మంది పైగా ఉచిత రక్త పరీక్షలు మందులు పంపిణీ చేశారు. మానసిక వ్యాధుల డాక్టర్ ఓంకారం సింధుజ డాక్టర్ వైష?వి ఇఎన్టి ,డాక్టర్ హేమంత్ జనరల్ సర్జరీ ,డాక్టర్ ప్రకాష్ ఆర్తో ,డాక్టర్ అనుదీప్ పీడియాట్రిషన్ ,డాక్టర్ హిమబిందు గైనకాలజిస్ట్ ,డాక్టర్ నేహా కంటి వైద్యులు,కళాశాల ప్రిన్సిప ల్ శ్రీనాథ్ రెడ్డి వీఆర్వోలు డి కిషోర్ బాబు వైవి రమణ పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం





## భూమా విఖ్యాత్ రెడ్డి విన్నర్ విల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం లిటిడిపి సీనియర్ నాయకుడు భూమా విఖ్యాత్

ఆళ్లగడ్డ ప్రతినిధి మే 11 పల్లె వెలుగు ఆళ్లగడ్డ లోని ప్రభుత్వ ఆసుపత్రిని కూటమి ప్రభుత్వ హయాంలో 100 పడకల ఆస్పత్రిగా అభివ ృద్ధి చేస్తామని ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో ఆదివారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో.. దేశ్ పాండే, నంద్యాల శాంతిరామ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని భూమా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భూమా మాట్లాడుతూ ఆళ్లగడ్డ లో ప్రస్తుతం ఉన్న 50 పడకల ఆసుపత్రి స్థాయిని 100 పడకల ఆసుపత్రిగా అభివ ృద్ధి చేసి రోగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఆస్పత్రిలో రోగులకు తగినన్ని వైద్య సేవలు అందుబాటులో లేవని తమ ద ృష్టికి వచ్చిందన్నారు. భవిష్యత్తులో కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివ ృద్ధి చేసి వైద్యం కోసం రోగులు సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా క ృషి చేస్తామన్నారు. నంద్యాల శాంతిరామ్ హాస్పిటల్ యాజమాన్యం వారు కోవిడ్ సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆళ్లగడ్డ నుంచి వచ్చిన రోగులకు ఆక్సిజన్, బెడ్ వంటి వసతులు కల్పించి చక్కని వైద్య సేవలు అందించి ఎందరో ప్రాణాలను కాపాడారని భూమా విఖ్యాత్ రెడ్డి కొనియాడారు. ఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో ప్రత్యేక డాక్టర్ల బ ృందం ఇక్కడికి రావడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యుల సేవలను ఆళ్లగడ్డ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూమా విజ్ఞప్తి చేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ ఉషారాణి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో మెగా వైద్య శిబిరం 200 మంది పైగా ఉచిత రక్త పరీక్షలు మందులు పంపిణీ చేశారు అడిగిన వెంటనే వైద్య శిబిరానికి విచ్చేసిన శాంతిరామ్ హాస్పిటల్ సైక్రియాట్రిక్ స్పెషలిస్ట్ డాక్టర్ సింధుజ కు డాక్టర్ వైష?వి,డాక్టర్ హేమంత్, డాక్టర్ ప్రకాష్,డాక్టర్ రణదీప్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ నేహా,వారందరికీ క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల పాకిస్తాన్ యుద్ధంలో మరణించిన వీర జవాన్ మురళి నాయక్ మ ృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భూమా శ్రీనివాసరెడ్డి, డా .విష?వర్ధన్, తదితర స్పెషలిస్ట్ డాక్టర్ల బ ృందం, ఇన్నర్ వీల్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ టీఎంసీ గాయత్రీ దేవి, టీఎస్ విజయ, సరోజ, విజయలక్ష్మి, మాధవి, శ్రీదేవి,క ృష?కుమారి తదితరులు పాల్గొన్నారు.





## నేషనల్ మొబైల్స్ మల్టీ బ్రాండ్ మొబైల్ స్టోర్




## ఓపెనింగ్ కు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం

నంద్యాల ప్రతినిధి. మే 11 . పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక మూలాన్ పేట లో నూతనంగా 12 వ తేదీ పొన్నాపురం సమీవుల్లా , పొన్నాపురం జెబీవుల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న నేషనల్ మొబైల్స్ మల్టీ బ్రాండ్ మొబైల్ స్టోర్ ప్రారంభోత్సవానికి



ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ని ఆహ్వానించడం జరిగింది.




## కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను విజయవాడ ఎక్స్ ప్రెస్ రైళ్ళను తక్షణమే పునర్ధించాలి

నంద్యాల ప్రతినిధి. మే 11 . పల్లె వెలుగు ):ఉమ్మడి జిల్లా కర్నూలు- నంద్యాల జిల్లాలో కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను ఎక్స్ప్రెస్ రైలను తక్షణమే పునర్ధించాలని. నంద్యాల- రేణిగుంట.డెమో రైలును సరైన సమయానికి చేరుకునేలా మార్పు చేయాలని కోరుతూ



# అగ్ని ప్రమాదాలు నుండి రక్షణ..

## - విపత్తు సమయంలో ఎలా స్పందించాలి?
## - ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్
## - 12 న ఉదయం కలెక్టరేట్ లో మాక్ డ్రిల్ ను తిలకించండి
## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే మనల్ని మనం ఎలా కాపాడుకోవాలి? అగ్ని కీలల్లో, ఉక్కిరిబిక్కిరి చేసే పొగల్లో ఎవరైనా చిక్కుకుంటే ఎలా కాపాడాలి? భూకంపాలు, ఎడతెరపి లేకుండా కురిసే భారీ వర్షాలు సమయాల్లో భవనాలు కూలితే ఏమిచేయాలి? ఇలా వివిధ విపత్తుల సమయంలో సమయసూార్తీతో వ్యవహరిస్తే విలువైన ప్రాణాలను కాపాడవచ్చని.. ఈ నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న కలెక్టరేట్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 8.30 గంటల నుంచి 9 గంటల వరకు మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని.. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, రవాణా తదితర శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని, నగర ప్రజలు కూడా కార్యక్రమాన్ని తిలకించి అవగాహన కల్పించుకోవాలని కలెక్టర్ కోరారు. విపత్తు నిర్వహణ (%ణఱఅయిర్వతీ మీఘఱుస్త్రవఎవత్%)లో భాగంగా అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలి? అనే



దానిపై అవగాహన కల్పించడం ముఖ్యమని, సన్నద్ధత ప్రణాళికను సమీక్షించేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ దోహదం చేస్తాయని కలెక్టర్ లక్ష్మీశ ప్రకటనలో తెలిపారు

# గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి

నంద్యాల ప్రతినిధి. మే 11 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణ ఎన్జీవో కాలనీ నందుగల గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎస్.ఎస్.సి 2025 నందు 597 మార్కులతో స్టేట్ లెవెల్ టాపర్ గా నిలిచిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పోస్టర్ ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణలో స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ స్టేట్ లెవెల్ లో 597 మార్కులతో పాటు 590 మార్కులకు పైగా 6 మంది విద్యార్థులు సాధించడం విశేషమని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంత్రి విద్యార్థుల విజయాలను ప్రశంసించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి సన్మానించారు.



# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



## -కనీస వేతనం 26 వేల సాధన కై మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**నంద్యాల ప్రతినిధి. మే 11 . పల్లె వెలుగు ):** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్పాటి కాలంలో పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నేడు లేబర్ కోడ్స్ గా మార్చి పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారని లేబర్ కోడ్స్ రద్దుచేసి, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర?యించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 12వ పిఆర్సి అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల నిర్వహిస్తున్నటువంటి మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక స్వామి రెడ్డి భవన్ లో ఏఐటీయూసీ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పీ. సుంకయ్య పాల్గొని మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను చట్టాలను తుంగలో తొక్కుతున్నాడని, దేశంలో కార్మికుల శ్రమతో సంపాదించిన దేశ ఆర్థిక సంపదను కార్పొరేట్లకు బానిసలుగా చేస్తున్నాడని వారు విమర్శించారు.దేశానికి వెన్నెముకగా ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని తన రాజకీయ ఆర్థిక మిత్రులైన ఆదాని అంబానీలకు కట్టబెడుతూ ప్రవేట్ పరం చేస్తున్నాడని ఇలాంటి వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని వారన్నారు.దేశంలో కోట్లాది మంది అసంఘటితరంగ కార్మికులు, స్కీమ్ కార్మికులు కనీస వేతనాలకు దూరంగా కష్టపడి శ్రమ చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల్లో సంక్షేమ పతకాలు ప్రజలకు అందించడంలో



కీలక పోలిక పోషిస్తున్నారని అలాంటి వారికి వేతనాలు పెంచడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.తక్షణమే నెలకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆశ అంగన్వాడీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.ఆటో హమాలీ భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు పాటుపడాలన్నారు.దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎం. రమేష్ బాబు ది. బాలక ృష? ప్రసాదు,భాస్కర్, అబ్బాస్, శ్రీనివాసులు, కుళాయి స్వామి, వెదవతి తదితరులు పాల్గొన్నారు.

## హేమావతి లో తెదేపా గ్రామ కమిటీ ఏర్పాటు

### తెదేపా నాయకులు జయకుమార్, కుమార్ స్వామి, రామచంద్రప్ప ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు



**అమరాపురం పల్లె వెలుగు మే 11:** మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీకి సంబంధించిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల ఎంపిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను గ్రామ కమిటీలను ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, రామచంద్రప్ప ఆధ్వర్యంలో కమిటీలను ఎంపిక చేశారు, హేమావతి గ్రామపంచాయతీ అధ్యక్షుడిగా తిప్పే స్వామి, ఉపాధ్యక్షుడుగా రంగస్వామి, ప్రధాన కార్యదర్శిగా గోపి, కార్యనిర్వహక కార్యదర్శులుగా పుట్టలింగప్ప, నారాయణ, బసన్న, కార్యదర్శులుగా ముద్ద రాజు, హనుమంతరాయ, తిప్పన్న, కోశాధికారిగా శివకుమార్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. తెదేపా పార్టీ అభివ ృద్ధికి గ్రామస్థాయిలో తమ వంతు క ృషి చేస్తామని నూతన కమిటీ పేర్కొంది, ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, గొల్లమానపల్లి రామచంద్రప్ప, మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, శ్రీరాములు, కెంకెర తిప్పేస్వామి, కెంకెర శివన్న, క్లస్టర్ ఇన్చార్జిలు క ృష?మూర్తి, యూనిట్ ఇన్చార్జులు, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, ఐటీడీపీ మండల అధ్యక్షుడు నింగే గౌడ్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, దయానంద, మహాలింగప్ప, మెంబర్ సిద్దేశ్వర, వార్డ్ మెంబర్ రంగప్ప, డీలర్ గౌడప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మే 31 న చలో సిద్దేశ్వరంను విజయవంతం చేయండి

**నంద్యాల ప్రతినిధి. మే 11 . పల్లె వెలుగు ):** సిద్దేశ్వరం అలుగు సాధన కోసం జరిగే ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు మహేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం సందఠరేగా సంగమేశ్వరం దగ్గర మే 31 న జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతానికై భాగంగా కొత్తపల్లి మండలంలోని పెద్ద గుమ్మడాపురం, ముసలిమడుగు, ఎదురుపాడు, యం.లింగాపురం, గోకవరం తదితర గ్రామాలలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీశైలం ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ఇంకా ఇప్పటి వరకు న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు. రిజర్వాయర్ ఎగువన చేరిన మునక గ్రామాల ప్రజల త్రాగు, సాగునీటికై ఏర్పాటు చేస్తామన్న ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను ఇప్పటి వరకు చేపట్టలేదనీ..ఇదేనా భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చే బహుమానం అని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబరు 98 ద్వారా ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో కార్యాచరణ చేపట్టలేదని ఇది కాదా రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనమని విమర్శించారు. ఉన్న ఎత్తిపోతల పథకాలకు నీరు అందాలంటే శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగుల నీరు వుండాలనీ...కానీ ప్రభుత్వం 854 అడుగుల కంటే దిగువకు నీటిని తోడేసి ఇక్కడి ప్రజలకు బురదను మిగుల్చుతున్నారని తీవ్రంగా విమర్శించారు. రాయలసీమకు సాగునీటి హక్కులు ఉన్నప్పటికీ వాటిని కాపాడేందుకు సరియైన ప్రాజెక్టుల నిర్మాణాలను గాలికొదిలేసిన ప్రభుత్వం అమరావతిలో వేలకోట్లు ఖర్చుపెడుతూ రాయలసీమను ఎండగడ్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం వేయి కోట్ల నిధులతో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడితే 60 %ఎఎ% ల నీరు నిల్వ వుండి రాయలసీమలో త్రాగు, సాగునీటి కష్టాలను తీర్చవచ్చనీ రాయలసీమ సమాజం



కోరుకుంటుంటే ప్రభుత్వం మాత్రం అమరావతి, పోలవరం మీదనే కేంద్రీక ృతమై వుందని విమర్శించారు. ప్రజలందరూ తమ హక్కుల కోసం గళం విప్పాలనీ అందులో భాగంగా సంగమేశ్వరంలో మే 31 న జరిగే ప్రజా బహిరంగసభలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశాలలో సమితి నాయకులు భాస్కర్ రెడ్డి, మనోజ్, విషు?వర్ధన్ రెడ్డి, మూసా కలిముల్లా, అయ్యపురెడ్డి, చెన్నయ్య, శ్రీరాములు, సుబ్బరాయుడు, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - తిరువూరు డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### - కలెక్టరేట్‌లోనూ అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు
### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు** ఈ నెల 12వ తేదీ సోమవారంతిరువూరు డివిజన్ లోని మండలాలకు చెందిన ప్రజల సౌకర్యార్థం తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) జిల్లాస్థాయి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని తిరువూరు డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాస్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతోందని.. అయితే ఈసారి తిరువూరు డివిజన్ ప్రజల సౌకర్యార్థం తమకు సమీపంలోనే ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరువూరు బస్టాండ్ వెనుక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉదయం 10 గంటల నుండి అర్జీల స్వీకరణ ప్రారంభమవుతుందన్నారు. తిరువూరు డివిజన్ తో పాటు మిగిలిన ప్రాంతాల ప్రజలు కూడా తిరువూరులో అర్జీలు సమర్పించవచ్చని.. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో కూడా అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎప్పటి మాదిరిగానే డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

# పాక్ టెర్రరిస్టులే దొరికిపోతున్నారు..కాకాణి మాత్రం చిక్కడం లేదు ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు** గోవర్ధన్ రెడ్డి మోస్ట్ టాలెంటెడ్ అని పొగడ్తల వర్షం కురిపించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మనుబోలు మండలం గురువిందపూడిలో మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ పాకిస్థాన్ టెర్రరిస్టులు చిక్కుతున్నారు..కాకాణి మాత్రం దొరకడం లేదన్నారు కరోనా హౌస్ బహుమతిగా ఇస్తామని ప్రకటించినా ఆయన ఆచూకీ ఎవరూ కనిపెట్టలేకపోతున్నారు కాకాణి గోవర్ధన్ రెడ్డి మోస్ట్ టాలెంటెడ్..దోపిడీలు, అక్రమాలు చేసి తప్పించుకోవడంలో నెంబర్ 1 2016లో నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని నకిలీపత్రాలు తయారుచేశాడని అప్పట్లో ఆ కేసులోనూ రెండు నెలలు కనిపించకుండా పోయి సుప్రీంకోర్టుకు వెళ్లి కండీషన్ బెయిల్ తెచ్చుకున్నాడు ఇప్పుడు కూడా 45 రోజులుగా పరారీలో ఉన్నాడు,.ఎక్కడ ఏ కలుగులో నక్కాడో ఎవరూ కనిపెట్టలేకపోతున్నారు నేరాలు ఘోరాలు చేయడమే కాదు...తప్పించుకుని పారిపోవడం కూడా తెలిసిన నేర్పరి గా ఉన్నారు కాకాణి గోవర్ధన్ చేసిన పాపాలపై ఒక పుస్తకం రాసినాసరిపోదన్నారు ల్యాండ్, మైన్, వైన్, శాండ్ తో పాటు టోల్ గేట్లనూ సైతం వదిలిపెట్టలేదని

ఎస్సీ, ఎస్టీల భూములను సైతం కాజేసిన మహానుభావుడాయనఅన్నారు వావిలేటిపాడులో దళితులు, సర్వేపల్లిలో గిరిజనులభూములనుచెరపట్టాడన్నారు కాకాణి గోవర్ధన్ రెడ్డి పుణ్యాన వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని శాఖల్లో కలిపి సుమారు 25 మంది అధికారులు, ఉద్యోగులు సస్పెండ్ అయ్యారన్నారు టీడీపీ నాయకులపై దాడి చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడమే గాక తిరిగి వారిపైనే అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపించిన నియంత కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆనాడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేసిన పాపాలకు ఈ రోజు ఫలితం అనుభవిస్తున్నాడు

## తెలుగుదేశం పార్టీతో ఎమ్మెల్సీ భరత్ కుమ్మక్కు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) మే 11:** కుప్పం నియోజకవర్గ%శీ% శాంతిపురం మండలం మొరసనపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ జగదీష్ భార్య నీలిమ ఆదివారం ఎమ్మెల్సీ భరత్ ను తీవ్రంగా విమర్శించారు. తమను సస్పెండ్ చేసే హక్కు భరత్ కు లేదని ఆమె పేర్కొన్నారు. వైసీపీ పార్టీ కొరకు ఏ ఒక్క కార్యక్రమము ఎమ్మెల్సీ భరత్ చేయలేదని, తెలుగుదేశం పార్టీతో కుమ్మకయ్యారని సర్పంచ్ భార్య నీలిమ తెలిపారు. ఎమ్మెల్సీ భరత్ కార్యకర్తలకు అండగా ఉండడం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ వరకు తీసుకెళ్తానని ఆమె తెలిపారు.

# కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్ ను పరామర్శించిన ఎంపి



## -ఎస్పీతో మాట్లాడిన బైరెడ్డి శబరి.

**నంద్యాల ప్రతినిధి :: మే 11 పల్లె వెలుగు** కొద్ది రోజుల క్రితం జరిగిన హత్యాయత్నం ఘటనలో గాయపడిన కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్ ను నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి పరామర్శించారు. ఆదివారం ఉదయం ఆమె శ్యామ్ ఇంటికి చేరుకొని ఆ రోజు జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచే ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణాతో ఫోన్లో మాట్లాడారు. హత్యాయత్నం ఘటనలో కాలి వేళ్లకు తీవ్ర గాయాలైన విషయాన్ని ఆమె ఎస్పీ ద ృష్టికి తీసుకొని వెళ్లారు. ఒకటి రెండు రోజుల మరోసారి విచారించి న్యాయం చేస్తామని ఎస్పీ చెప్పినట్లు ఆమె తెలిపారు. ఎంపిగా గెలిచిన తరువాత మొదటిసారిగా ఇంటికి వచ్చిన ఆమెను శ్యామ్ సుందర్ లాల్ మరియు కుటుంబసభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలాగే ఆమెతో పాటు వచ్చిన కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన నరహరి విశ్వనాథెడ్డిని శ్యామ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు బింగుమళ్ల శ్యామసుందర్ గుప్తా, ఆజయ్, పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

**మంత్రిని కలిసిన ఎపియూడబ్ల్యుజే సభ్యులు** రాష్ట్ర, మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎపియుడబ్ల్యుజే సభ్యులు కలిసారు. కొద్ది రోజుల క్రితం జరిగిన ఘటనలో ఎపియుడబ్ల్యుజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్ సుందర్ లాల్ కు ఇప్పటికి వరకు న్యాయం జరగలేదని జిల్లా అధ్యక్షులు మధుబాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ బాషలు మంత్రికి వివరించారు. ఘటన జరిగి రోజులు

గడిచిపోతున్నా పోలీసులు న్యాయం చేయలేదని తెలిపారు. వెంకటేష్ బాబు అలియాస్ ఎ టూ జెడ్ బాబు జరిపిన హత్యాయత్నంలో శ్యామ్ కాలి వేళ్లకు తీవ్ర గాయాలు అయినా గాయాలు కాలేదని కొందరు పోలీసులు వాఖ్యానిస్తున్న విషయాన్ని మంత్రి ద ృష్టికి తీసుకొని వెళ్లారు. చివరికి వైద్యాధికారులపై వత్తిడి చేసి మెడికల్ సర్టిఫికేట్ పొందినట్లు కొందరు పోలీసులు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శ్యామ్ కు తగిలిన



గాయంపై మెడికల్ బోర్డుకు వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రికి తెలిపారు. స్పందించిన మంత్రి వెంటనే సిఐతో మాట్లాడారు. ఆ తరువాత ఎస్పీతో మాట్లాడారు. రెండు రోజులు వేచి ఉండాలని మంత్రి సభ్యులకు సూచించారు. మరోసారి పోలీసులు ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు. రెండు రోజుల తరువాత న్యాయం జరగకపోతే న్యాయం కోసం మరోసారి కార్యాచరణ ప్రకటిస్తామని మంత్రికి తెలిపారు. తమ ఫిర్యాదులపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేయించాలని కోరారు. శ్యామ్ ఘటనలో కోర్టును ఆశ్రయించే విషయమై న్యాయ నిపుణులుతో మాట్లాడుతున్న విషయాన్ని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు దేశం ఎప్పుడు రుణపడి ఉంటుంది

### టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 11 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణము లోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న కెవికె ఇండోర్ స్టేడియం నందు లక్ష్య స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో అమరవీరులైన జవాన్లకు టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఉగ్ర దాడిలో వీర మరణం పొందిన మురళి నాయక్, సచిన్ యాదవ్ రావు జవాన్ల చిత్రపటాలకు భూమా విఖ్యాత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందఠరేగా భూమా విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రదాడిలో వీరమరణం పొందిన జవాన్ల కుటుంబాలకు టిడిపి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం ఆళ్లగడ్డ లో ఏర్పాటుచేసిన లక్ష్య అకాడమీకి భూమా కుటుంబం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భూమా విఖ్యాత్ రెడ్డి హామీ ఇచ్చారు.




## ఇప్పే వారి పెళ్లి సందడిలో టిడిపి కౌన్సిలర్ దయాసాగర్,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 11** ఎమ్మిగనూరు పట్టణం 30 వ వార్డు అధ్యక్షులు ఇప్పే నరసప్ప కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ %ఎ.+ూ%. దయసాగర్, మాజీ కౌన్సిలర్ యం. మధుబాబు, 31 వ వార్డు అధ్యక్షులు

పట్టా నాగరాజు, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు సత్య, బిజెపి పట్టణ అధ్యక్షులు జట్టప్ప, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత శివ, ఈ వివాహ వేడుకల్లో ధూపం రంగన్న, గలగల మారెప్ప,భీమన్న, కన్నయ్య, గెలాక్సీ తదితరులు పాల్గొన్నారు.



# దేశ భద్రత కోసం 10 శాటిలైట్లు నిరంతరం పనిచేస్తున్నాయి

## ఇస్రో చైర్మన్. వి నారాయణ

**అగర్తల చీఫ్ బ్యూరో మే 11 పల్లె వెలుగు** దేశ భద్రతే లక్ష్యం... ఇస్రో చైర్మన్ కీలక వ్యాఖ్యలు 10 ఉపగ్రహాలతో నిరంతర నిఘాఉపగ్రహ, డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం లేకపోతే మనం లక్ష్యాలను చేరుకోలేమని వెల్లడిదేశ పౌరుల భద్రత, సురక్షతో పాటు వ్యూహాత్మక ప్రయోజనాల పరిరక్షణ కోసం పది అత్యంత కీలకమైన ఉపగ్రహాలు నిరంతరం నిఘా నేత్రాలుగా పనిచేస్తున్నాయని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. అగర్తలలో ఆదివారం జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (సీఏయూ) ఐదవ స్నాతకోత్సవంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉపగ్రహాలు దేశ భద్రతకు కవచంలా నిలుస్తున్నాయని ఆయన నొక్కిచెప్పారు. “దేశ భద్రతను కాపాడుకోవాలంటే, మనకున్న 7,000 కిలోమీటర్ల సువిశాల సముద్ర తీర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలి. అత్యాధునిక ఉపగ్రహ, డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం లేకపోతే అనేక వ్యూహాత్మక లక్ష్యాలను మనం చేరుకోలేం,” అని నారాయణన్ స్పష్టం చేశారు. ఈ పది ఉపగ్రహాలు సరిహద్దు భద్రత, అంతర్గత భద్రత, సముద్ర జలాల పరిరక్షణ వంటి అంశాలపై నిరంతర సమాచారాన్ని అందిస్తాయని, తద్వారా సత్వర చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని ఆయన తెలిపారు. భద్రతాపరమైన అంశాలతో పాటు, ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, టెలీ-ఎడ్యుకేషన్, టెలీ-మెడిసిన్, వాతావరణ అంచనాలు, విపత్తుల సమయంలో నష్ట నివారణ వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే, నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ పలు ఘనతలు సాధించిందని, చంద్రయాన్-1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు. అమెరికాతో కలిసి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన, అత్యాధునిక భూమిని చిత్రీకరించే ఉపగ్రహాన్ని నిర్మిస్తున్నామని,



దీనిని భారత్ నుంచే ప్రయోగిస్తారని వెల్లడించారు. ఈ ప్రగతి దేశ భద్రత, పౌర సేవలకు మరింత ఊతమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా నరసింహస్వామి జయంతి



**నంద్యాల ప్రతినిధి. మే 11 . పల్లె వెలుగు ):**నంద్యాల కోదండ రామాలయం లో వెలసిన

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఆదివారం “శ్రీ నరసింహస్వామి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా స్వామి వారికి అర్చకులు శ్రీ ధనుంజయ శర్మ పంచామ ృత విధాన అభిషేకం, విశేష అర్చనలు, అలంకరణ, మహా మంగళ హారతి కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిపించారు.తదుపరి పాలకవర్గం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు..


# బిగ్ టివి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

## జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పుష్పావతి



**నందవరం నంది పత్రిక మే 11** హాస్పిటల్ డాక్టర్ల ఫయాజుద్దీన్, కౌశిక్ ఫాతిమా, అశ్వక్ సహకారంతో %దీ×+ ుఎ% ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ మరియు మదీనా హెల్త్ కేర్ సెంటర్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రజలు ఉచిత వైద్య సేవల్ని పొందారు. పుష్పవతమ్మ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ మాత ృ దినోత్సవ సందఠరేగా బిగ్ టీవీ తరపున మెడికల్ క్యాంపు ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మెగా మెడికల్ క్యాంపును ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం గ్రామపంచాయతీలో పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకొని వైద్యసేవల్ని పొందాలన్నారు. ఇలాంటి మెడికల్ క్యాంపులు మరిన్ని ఏర్పాటు చేసి ప్రజల్ని ఆరోగ్యంగా ఉంచాలని బిగ్ టివి యాజమాన్యాన్ని , కిమ్స్%�ډ% మదీనా హెల్త్ కేర్ సెంటర్ హాస్పిటల్ బ ృందాన్ని ఆయన కోరారు.

# ఓంకార్ మృతితో దిగ్భ్రాంతికి లోనైన ఆంధ్రప్రదేశ్ వొకేషనల్ ట్రైనర్లు



## వారి కుటుంబానికి ఐక్యంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 11** ఆంధ్రప్రదేశ్ లోని వివిధ రకాల ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి నుండి ఇంటర్ వరకు వొకేషనల్ శిక్షణ రంగంలో తమ విలువైన సేవలు అందిస్తున్న వొకేషనల్ ట్రైనర్లు అందులో ఒకరైన ట్రైనర్ ఓంకార్ ఇటీవల అకాల మరణం వ ృత్తిపరంగా మరియు వ్యక్తిగతంగా తీవ్ర దిగ్భ్రాంతిని మిగిల్చింది. ఆయన మ ృతి వొకేషనల్ శిక్షణ రంగంలో తీరని లోటుగా మిగిలింది. ఈ విషాద సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వొకేషనల్ ట్రైనర్లు ఐక్యంగా ముందుకొచ్చారు. ఓంకార్ లేని లోటును పూరించలేకపోయినా, ఆయన కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని వివిధ రకాల మాధ్యమాలనుండి మరియు వ్యక్తిగతంగా సమకూర్చారు. ఈ సాయాన్ని కడపలో నివాసం ఉంటున్న ఓంకార్ భార్యకు అందజేసి, ఆమెకు మరియు వారి కుమారుడి భవిష్యత్ అవసరాల కోసం వినియోగించేలా చేశారు.

ఈ సందఠరేగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వొకేషనల్ ట్రైనర్లు ఓంకార్ కుటుంబాన్ని సందర్శించి, పరామర్శించి, ధైర్యం చెప్పారు. ముఖ్యంగా కర్నూలు జిల్లా నుంచి శివక ృష? యాదవ్, నరేష్, శివకుమార్, చరణ్, కార్తీక్, ఇతర జిల్లాల నుంచి సుధాకర్, రామారావు, మహేష్, గురుప్రసాద్ , కుమార్ ,తేజ, రంగనాథ్ , శిరీష విజయలక్ష్మి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. “ప్రతి ట్రైనర్ మన కుటుంబ సభ్యుడే, ప్రతి ట్రైనర్ బాధ్యత మనదే” అనే నినాదంతో ట్రైనర్లు చేయిచేయి కలిపి, ఓంకార్ గారి కుటుంబానికి బ్రతుకుకు భరోసా ఇచ్చారు. ఈ సంఘీభావ చర్య వొకేషనల్ ట్రైనర్ల ఐక్యతకు, మానవీయతకు నిదర్శనంగా నిలిచింది.

# శ్రీ కామేశ్వరి అమ్మవారికి బంగారు హారం విరాళం



**మహానంది మే 11 పల్లె వెలుగు –** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి భక్తులు బంగారు హారంను విరాళంగా అందజేశారు.ఆదివారం హైదరాబాద్ కు చెందిన దోర్నాల రామచంద్ర మూర్తి, వరలక్ష్మి దంపతులు,వారి కుటుంబ సభ్యులు కీర్తిశేషులు మావిళ్ళపల్లి రామసుబ్బయ్య శాస్త్రి, రామసుబ్బమ్మ జ్ఞాపకార్థం 57 గ్రాముల బంగారు హారంను విరాళంగా భక్తితో అందజేశారు.దాతలను దేవస్థానం అధికారులు అభినందించగా,వేదపండితులు వేద ఆశీర్వాదం అందించి,తీర్థప్రసాదాలు అందజేశారు.

# పి ఆర్ సి కమిటీ చైర్మన్ నియమించి వెంటనే పిఆర్సి ప్రకటించాలి

## బి టి ఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్ డిమాండ్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 11** రాష్ట్ర ప్రభుత్వం 12వ పి ఆర్ సి కమిటీ చైర్మన్ ని నియమించి వెంటనే పిఆర్సి ప్రకటించాలని బి టి ఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

**ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ.** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, ఒకవేళ కమిషన్ ఏర్పాటు ఆలస్యమయ్యే పక్షంలో ఉద్యోగులకు 30% మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డి. ఏ . లను విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, మెమో 57 ప్రకారం సెప్టెంబర్ 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన 11 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని, డిమాండ్ చేశారు.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చాలా ఆలస్యమైందని 2023 జూలై 1 నుండి అమలు కావలసిన పిఆర్సి ఇప్పటివరకు అమలు కాకపోవడం విచారకరమని ప్రభుత్వం వెంటనే స్పందించి పిఆర్సి కమిటీ చైర్మన్ ని నియమించి పిఆర్సి ప్రకటించాలని బి టి ఏ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జయరాం, చంద్రశేఖర్, కేశన్న తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి జాతరాలో ఆకట్టుకున్న బండ్ల ప్రదర్శన.



**నారాయణఖేడ్ మే 11 పల్లె వెలుగు ):-** నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి, భూ లక్ష్మ దేవి, శివుని జాతర ఉత్సవాలు ఆదివారం అట్టా సంగ ప్రారంభం కాగా భూ లక్ష్మమ్మ తల్లి గారి గ్రామమైన ఎల్గోయి, గ్రామం నుండి ఆ గ్రామస్తులు పెద్ద ఎత్తున బండ్లను తీసుకొని తుర్కపల్లి, కి వచ్చి అమ్మవారి గుడి చుట్టూ ప్రదర్శనలు చేయించారు. అంతేకాకుండా కామారెడ్డి జిల్లా ధర్మారం, తదితర గ్రామాల నుండి కూడా భక్తులు బండ్లను తీసుకొని వచ్చారు. ఎడ్ల బండ్లు 80 ట్రాక్టర్లు 90 గుడి చుట్టూ ఐదు ప్రదక్షిణాలు చేశాయి. సాయంత్రం నుండి బండ్ల ప్రదర్శన నిర్వహించగా రాత్రి బోనాల ప్రదర్శన అట్టహాసంగా చేపట్టారు. భూ లక్ష్మమ్మను దర్శించుకోవడానికి దూరప్రాంతాల నుండి అనేక మంది ఉదయం నుండే తరలి రావడంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు పొర్లు దండాలు అన్నదానం తదితర మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో తుర్కపల్లి, ఎల్గోయి గ్రామాలకు చెందిన ప్రముఖులు యువకులు, మహిళలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టారు కాగా జాతర సందఠరేగా భూ లక్ష్మమ్మ తల్లిని స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# పాత్రికేయుని కూతురు వివాహ వేడుకల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**కొత్తపల్లి : పల్లె వెలుగు :** మండలం సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రజ్యోతి విలేఖరి భాస్కర్ గౌడు కూతురు పద్మిని వివాహనికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం నంద్యాల పట్టణం ఎన్ జీ ఓ కాలనీ లోని హౌసింగ్ బోర్డు కో- ఆపరేటివ్ సోసైటీ ఫంక్షన్ హాల్ లో భాస్కర్ గౌడు కూతురు వివాహం జరిగింది. అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాస్కర్ గౌడు కుటుంబ సభ్యులు, బంధువులతో ముచ్చటించి నూతన వధూ వరులు పద్మిని, జయ సూర్య గౌడు లను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు చెప్పారు.

# శ్రీకృష్ణుడు ద్వారకను ఏలింది నిజమా..?

## -క్రీస్తు పూర్వం 3012లో మరణం

## -నాసా నిర్ధారణ



**మంత్రాలయం మే11 (పల్లె వెలుగు ప్రతినిధి)** ద్వాపరయుగంలో ధరణీ పాలకుడు శ్రీక ృష?డని హిందువుల విశ్వాసం. చెరసాలలో పుట్టి పెరిగి బ ృందావనంలో రాసలీలలు ఆడారని వారి నమ్మకం. ద్వారక రాజధానిలో ఆయన అష్టభామలతో పరిపాలన సాగించారని పురాణాలు పేర్కొంటున్నాయి. ఇదంతా కల్పిత గాథ అని నాస్తికుల వాదన, ఆస్తికులు మాత్రం ఇది నిజమేనని నమ్ముతారు. ఇదే విషయమై ఎంతో కాలంగా వాదప్రతివాదాలు చోటు చేసుకూంటున్నాయి. ద్వారకలోని సముద్రగఠరే లోంచి బయటపడుతున్న అవశేషాలు మాత్రం శ్రీక ృష?డి ఆస్థిత్వాన్ని నిరూపిస్తున్నాయి. ద్వాపర యుగంలో ఆయన ఈభూమి మీద పరిపాలన సాగించాడన్నది వాస్తవమని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ(నాసా) తాజాగా ప్రకటించింది. క్రీస్తుపూర్వం 3012 ఫిబ్రవరి 17వ తేదీన శ్రీక ృష?డు తనువు చాలించారని లెక్క పెట్టింది. ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఖగోళశాస్త్రం ఆధారంగా ఈలెక్కలు చేసినట్లు నాసా వెళ్ళడించింది. ఆయన అద ృశ్యమైన రోజున నవగ్రహాలను, మేషరాశి ఒకే రేఖపై నిలిచాయని కూడా పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా శ్రీక ృష?డిపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే నాసా పరిశోధన జరిపి ఈవివరాలను వెళ్ళడించింది.

# మే 15 నుంచి వాట్సాప్‌లో రేషన్ కార్డు దరఖాస్తు: మంత్రి నాదెండ్ల

రాష్ట్రంలో పౌర సరఫరాల సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. నూతన రైస్ కార్డుల జారీతో పాటు ఇతర ఆరు రకాల అనుబంధ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ సేవలను ఇప్పటికే 72,519 మంది వినియోగించుకున్నారని, మే 15వ తేదీ నుంచి వాట్సాప్ గవర్నెన్స్ విధానం ద్వారా కూడా ఇంటి వద్ద నుంచే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు పట్టణ సీఐ యుగంధర్

**ఆళ్లగడ్డ ప్రతినిధిమే 11 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పికె ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణసిఐ యుగంధర్ మరియు ఆళ్లగడ్డ పట్టణఎస్ఐ జయప్ప ఆకస్మికంగా బస్టాండు, పార్సిల్ సర్వీస్ సెంటర్లు విస్త ృతంగా తనిఖీ చేశారు. ఈ సందఠరేగా సీఐ యుగంధర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో విస్త ృతంగా తనిఖీలు చేశామని అపరచు అనుమానం వస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా అలాగే బస్టాండ్ లో ప్రయాణికులు కూడా బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తమ విలువైన వస్తువులు గమనించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు పట్టణంలో పోలీసులు ప్రతిదీ గమనిస్తూ ఉంటారని ఏ సమాచారం తెలిసిన తమకు తెలిపాలని సీఐ యుగేందర్ బాబు తెలిపారు.



# మనీపర్సు రైలులో పర్సు పోయింది.

**మంత్రాలయం మే11 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఒకతను రైల్లో తన పర్సు పోగొట్టుకున్నాడు. అక్కడా ఇక్కడావెదికాడతను. ఎక్కడా దొరకలేదు. ఆలోచిస్తూ సీట్లో కూర్చున్నాడు. బాత్రూంకి వెళ్ళినప్పుడు పర్సు ఉంది. తిరిగొచ్చినప్పుడు పర్సు ఉంది. వాటర్ బాటిల్ కొన్నప్పుడు పర్సులోంచి తీసే డబ్బులు ఇచ్చాడు. చిల్లరతీసుకుని జాగ్రత చేశాడు కూడ. మరెక్కడ పారేసుకున్నట్టు? అంతు చిక్కలేదతనికి. కాశీకి వెళ్తూ ఈ పర్సు గోలేమిటి? పోతే పోయింది. రానూపోనూ టిక్కెట్లు ఫోన్లో ఉన్నాయి. ఓవెయ్యిరూపాయలు పైబడి ఫోన్ పేలో ఉంది. చాలు అనుకున్నాడు. అబ్బాయిని ఓఅయిదువేలు అడుగుదాం అనుకున్నాడుకాని, ఏమిటో అడగబుద్ధికాలేదు. మొన్ననే మందులకి అయిదువేలు ఉంచ్చాడు. కాశీకి అంటే టిక్కెట్లు తీసిచ్చాడు. ఇంకా ఎంతకని? అందుకనే అడగలేదు. అన్నదానసత్రాలు చాలా ఉన్నాయి కాశీలో. ఇంత అన్నం పెడతారు. తిని ఏగుడి ముంగిట పడుకున్నా అయిపోతుంది. మూడు రోజులు గిర్రున తిరిగిపోతాయి. నాలుగోనాడు తిరుగు ప్రయాణం అనుకున్నాడు అతను. అంతలో ఎవరో స్త్రీ పెద్దగొంతుతో అడిగిందిలా. ఈపర్సు ఎవరిదండీ? నాకు దొరికింది. తేరుకుని, ఆమె చేతిలోని పర్సును చూశాడు అతను. ఆపర్సు తనదే! నాదేమేడం అన్నాడు. ఎళీళీజువు ఏమిటి? అందామె. అందులో రెండు వందనోట్లూ, ఓయాభైనోటూ, ఇంకా కొంత చిల్లరా ఉంటుంది. అలాగే మా మనవరాలు ఫోటో ఉంటుంది అందులో. చెప్పాడతను. ఫోటో వెనుక మా ముద్దుల మనవరాలు మాధురి అని రాసి ఉంటుంది. అన్నాడు. పర్సులోని ఫోటో తీసి, చూసింది ఆమె. అతను చెప్పినట్టుగానే రాసి ఉంది. పర్సు ఇచ్చివేసిందతనికి. వచ్చి ఎదురుగా కూర్చుంది. కబుర్లు మొదలెట్టింది. చాలా పాత పర్సు, ఎప్పుడుకొన్నారు?

కొనలేదు. గిఫ్ట్ గా వచ్చింది. నేను ఎనిమిదివ తరగతి పాసైనప్పుడు మానాన్నగారు దీనిని నాకు గిఫ్ట్ గా ఇచ్చారు. చెప్పాడతను. పర్సులో ఫోటోలు పెట్టుకోవడం ఎప్పటి నుంచి అలవాటు? నాన్న ఇచ్చినప్పటినుంచే అలవాటు. అప్పట్లో మా అమ్మగారి ఫోటో పెట్టుకున్నాను. తర్వాత? డిగ్రీ చదువుతున్నప్పుడు నా గర్ల్ ఫ్రెండ్ ఫోటో పెట్టుకున్నాను. ఆతర్వాత? నాకు పెళ్ళయింది. మా ఆవిడ ఫోటో పెట్టుకున్నాను. ఇప్పుడు మనవరాలు ఫోటో పెట్టుకున్నారు. అంతేనా? అడిగిందామె. పర్సులో ఎప్పుడూ లేడీస్ ఫోటోసేతప్ప జెంట్స్ ఫోటోస్ పెట్టుకోరేం! కారణం? అడిగింది. సమాధానం చెప్పలేదతను. నవ్వి ఊరుకున్నాడు. నాన్న కొనిచ్చిన పర్సు, కాని నాన్నకి అందులో చోటులేదు. చిత్రంగా లేదూ? నవ్విందామె.అబ్బాయి ఫోన్ చేశాడింతలో. స్పీకర్లో పెట్టి వినసాగాడతను. నాన్నా! ఆఫీసు మీటింగ్ లోపడి నీసంగతే మరచి పోయాను. ఇప్పుడుగుర్తొచ్చింది. నీఖర్చులకుగాను పదివేలు ఫోన్ పే చేస్తున్నాను. వచ్చిందీ లేందీ చూస్కో. డబ్బులు జమ అయినట్టుగా మేసేజ్ వచ్చింది. మేసేజ్ వచ్చినట్టుగా మ్యూజిక్ వచ్చింది. చూసుకున్నాడతను. ఇప్పుడు కొడుకు పంపించిన పదివేలుసహా మొత్తం పదకొండువేల మూడువందల ఇరవై రూపాయలు ఫోన్ పేలో ఖర్చులకు ఉన్నాయి. చాలు అనుకున్నాడతను. ఆమెవైపు చూశాడు. నాన్నల్ని కొడుకులు గుండెల్లో దాచుకుంటారు మేడం, పర్సుల్లో కాదు. అన్నాడు. స్త్రీని కళ్ళతోకాదు, గుండెతో చూడాలి. అందుకనే గుండెకు దగ్గరగా ఉన్న జేబులో పర్సులో ఆమెను దాచుకుంటాడు మగాడు. అని నవ్వాడతను. రైలు మరింత వేగాన్ని పుంజుకుంది. చాయ్ చాయ్! గరం గరం చాయ్ అంటూ టీ అమ్మకానికి వచ్చింది.

# మహిళ లేకపోతే సమాజమే లేదు.

**-మహిళ ఏమి చేసినా తప్పే ఎందుకంటే ఆడపిల్ల కాబట్టి. - నవ్వితే అమ్మో ఆ పిల్ల చూడండి బుద్ధిలేకుండా ఎలా నువ్వుతుందో అంటారు.**

**మంత్రాలయం మే11 పల్లె వెలుగు (ప్రతినిధి)** మహిళ ఏమి చేసినా తప్పేనా. ఎందుకంటే ఆడపిల్ల కాబట్టి.

ఏడిస్తే దరిద్రం ఏడవకూడదు అంటారు. నలుగురిలో కలిసిపోతే సిగ్గుఎగ్గూ లేకుండా చూడండి ఎలా ఉందోనని నలుగురిలో అంటారు. నలుగురితో కలవకపోతే ముచ్చు మొహంది అస్సలు కలవదు అంటారు. బయటకు వెళ్లి అన్ని పనులు చక్కబెట్టు కుంటే అమ్మో. అసాధ్యురాలు అంటారు. బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటే చేతకాని అసమర్థురాలు అంటారు. ఉద్యోగం చేస్తే మగరాయుడు అంటారు. ఇంట్లో ఖాళీగా ఉంటే సోమరి అంటారు. లక్షణంగా తయారయితే సోకులాడి అంటారు. చింపిరిగా ఉంటే మోటు మనిషి, మొరటు మనిషి అంటారు. భర్తను ప్రపంచంగా భావిస్తే రెండో పని లేదు మొగుడే ప్రపంచం అంటారు. భర్తను పట్టించు కోకుండా హద్దుల్లో ఉంటే దానికి పొగరు బెట్టు చేస్తుంది అంటారు. పిల్లల్ని త్వరగాకంటే ముసలిది అయ్యింది. అంటారు. లేటుగా కంటే ఈలోపు కొన్ని నోర్లు గొడ్రాలు అంటాయి. భర్త బయటకు వెళ్ళేటప్పుడు ఎదురొస్తే ఈవిడ ఎదురొస్తేనే తిరిగి వస్తారా అంటారు. భర్త బయటకు వెళ్లేటప్పుడు ఎదురు రాకపోతే ఎప్పుడు పనిపని, దీనికి ఇంటి పని తప్ప మొగుడు ధ్యాస ఉండదు. పాపం పొద్దునే వెళ్తే ఎప్పుడో రాత్రికి కదా వచ్చేది అంటారు. భర్త కోసం ఎదురు చూస్తుంటే ఎక్కడికి పోతారు రారా అంటారు. ఎదురు చూడకపోతే వాడి జీతం మీద ఉన్న శ్రద్ధ మనిషి మీద ఉండదు అంటారు. పిల్లలకి భయం చెప్తే వామ్మో. అది తల్లి కాదు రాక్షసి అంటారు. ముద్దుగా గారాబంగా పెంచితే హద్దు లేకుండా పెంచుతుంది అంటారు. ఒక రూపాయి ఖర్చుపెడితే దుబారా అంటారు. దాచిపెడితే పీనాసి అంటారు ఓపెన్గా మాట్లాడితే ఏది దాచుకోలేదు అంటారు. మౌనంగా ఉంటే కుళ్లు ఎక్కువ వ్యసన పడుతుంది అంటారు ఇవన్నీ ప్రతి ఒక్క మహిళ ఏదో సమయంలోఎదుర్కొంటూనేఉంటుంది. కాని తానెక్కడ క ృంగిపోదు ఎందుకంటే స్త్రీ కాబట్టి మాత ృమూర్తి కాబట్టి. మాత ృదేవోభవ.



# తనహ్ లాట్ ఆలయం





**మంత్రాలయం మే11 పల్లె వెలుగు (ప్రతినిధి)** తనహ్ లాట్ ఆలయం సహజ సౌందర్యంతో పాటు, బాలినీస్ హిందువులకు కూడా ఒక ముఖ్యమైన ప్రార్థనా స్థలం. స్థానిక హిందువులు ఈఆలయాన్ని సముద్ర సంరక్షక దేవతకు అంకితం చేశారని నమ్ముతారు. మాయా ప్రకాశం, అదుతేమైన ద ృశ్యాలు తనహ్ లాట్ ఆలయాన్ని ఎవరైనా తప్పక చూడవలసిన గమ్యస్థానంగా చేశాయి. బాలిలో తప్పక చూడాల్సిన దేవాలయాలలో ఒకటి తనహ్ లాట్ ఆలయం. ఇది హిందూమహాసముద్రంలో ఒక అదుతేమైన రాతిపై ఉన్న ఆలయం అదుతేమైన నిర్మాణం ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. ఇది తీరప్రాంతం నుంచి కేవలం 20 మీటర్లు (65.6 అడుగులు) దూరంలో ఉన్న 3 ఎకరాల విస్తీర?ంలో ఉన్న రాతిపై నిర్మించబడింది. ఈహిందూ దేవాలయం సముద్రం, భూమి రెండూ కలసి దైవంగా ఏర్పడ్డాయని నమ్ముతారు. ఈ ఆలయం చుట్టూ మహాసముద్రం ఉండడంవల్ల పెద్ద ఎత్తున అలలు వస్తుంటాయి. ఒకసారి అల వస్తే ఆలయం మెట్లన్నీ నీటిలో మునిగిపోతాయి. అల వెళ్ళగానే ఆలయానికి వెళ్ళేందుకు మెట్లమార్గం కనిపిస్తుంది. ఆసమయంలోనే ఆ ఆలయంలోకి వెళ్లాల్సి ఉంటుంది. బాలిలోని సముద్ర దేవతలకు (దేవా బరుణ లేదా భటర సెగర లేదా నోరర్థ) అంకితం చేయబడిన ఏడు సముద్ర దేవాలయాలలో ఇది ఒకటి. ఇవి బాలి ద్వీపం తీరప్రాంతం చుట్టూ నిర్మించ బడ్డాయి. బాలిని దుష్ట సముద్ర ఆత్మల నుంచి రక్షిస్తాయని నమ్ముతారు. ఇది 16వ శతాబ్దంలో భగవాన్ డాంగ్ హయాంగ్ నిరర్థ అనే బ్రాహ్మణుడు జావా నుంచి బాలిలో హిందూ మతాన్ని వ్యాప్తి చేయడానికి వెళ్ళినప్పుడు ప్రారంభమైంది. అతను తబానన్‌లోని ఒక గ్రామంలో ప్రజలతో కలిసి కొన్ని ప్రార్థనలు చేసాడు. తరువాత బీచ్ వెంబడి నడిచాడు. తన పవిత్రమైన, అతీంద్రియ మార్గదర్శకత్వం ప్రకారం తనహ్ లాట్ ఉన్న ప్రదేశానికి చేరుకున్న తర్వాత దేవుడిని ఆరాధించడానికి ఇది సరైన, పవిత్రమైన ప్రదేశం అని కనుగొన్నాడు. ఇక్కడ ఒక ఆలయాన్ని నిర్మించమని ప్రజలకు సలహా ఇచ్చాడు. తనహ్ లాట్ ఆలయంలో మరొక విశిష్టత ఏమిటంటే ఈఆలయం సముద్రపు ఉప్పు నీటితో చుట్టుముట్టబడి ఉన్నది. అయితే ఆలయం కింద ఒకగుహ, మంచినీటి బుగ్గ ఉంది. ఈనీటిలో ఆత్మలను శుద్ధిచేసే శక్తి, వ్యాధులను నయం చేసేశక్తి కలిగి ఉందని స్థానికుల నమ్మకం. ఈపవిత్ర నీటి బుగ్గను 'బేజీ కలేర్' అని పిలుస్తారు. ఇక్కడ ప్రార్థనలు చేస్తారు. ఈ నీటిలో ముఖం శుభ్రం చేసుకుని. ప్రధాన ఆలయంలోకి ప్రవేశించే ముందు ఆ నీటిని త్రాగాలి. తనహ్ లాట్‌లో పియోదలం లేదా పూజవాలి అని పిలువబడే ఒక పెద్ద వేడుక ప్రతి 210 రోజులకు ఒకసారి జరుగుతుంది. ఇది కునింగన్ దినోత్సవం తర్వాత 4వ రోజు ప్రారంభమై మూడు రోజుల పాటు కొనసాగుతుంది. బాలి వ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ సంక్షేమం, భద్రత కోసం ప్రార్థనలు చేస్తారు. కునింగన్ అనేది గలుంగన్ వేడుక సమయంలో భూమిని సందర్శించిన తర్వాత పూర్వీకులు స్వర్గానికి తిరిగి చేరుకుంటారని నమ్మకం. ఈఆలయం మొత్తం ఒకే రాయిపై ఉంటుంది. పెద్ద బండను ఆలయంగా చెక్కారు. అనేకాదు ఈతనాహ్ లాట్ ఆలయం చుట్టూ ఎనిమిది దేవాలయాలున్నాయి. ఈ ఆలయంలో పురాతన విలువైన సంపద ఉందని. ఆసంపదను సురక్షితంగా ఉంచడానికి కంటికి కనిపించని విష సర్పాలు కావాలా ఉంటాయని నమ్మకం. ఇక్కడ ఉన్న వస్తువులను ఎవరైనా దొంగిలించాలని చూస్తే కంటికి కనిపించని విష సర్పాలుకాటు వేసి చంపుతాయని స్థానికులు చెబుతారు.

## తనను టర్కీ పోనివ్వలేదంటూ ముంబైలో పోలీసులకు ఫిర్యాదు చేసిన కేఏ పాల్

ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్‌కు ముంబై విమానాశ్రయంలో ఊహించని పరిణామం ఎదురైంది. టర్కీ పర్యటనకు సిద్ధమైన తనను, తన బ ృందాన్ని ఇండిగో ఎయిర్‌లైన్స్ సిబ్బంది విమానం ఎక్కకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై కేఏ పాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ సీఈఓ మరియు సంబంధిత సిబ్బందిపై ముంబైలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

శాంతి చర్చల కోసం తాను టర్కీ వెళుతుంటే విమానం ఎక్కనివ్వలేదని కేఏ పాల్ సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేశారు. ముంబై నుంచి ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన 6%జు% 017 విమానంలో తాము టర్కీకి ప్రయాణించాల్సి ఉందని, అయితే, విమానం ఎక్కేందుకు ప్రయత్నించిన సమయంలో ఇండిగో సిబ్బంది తమను అడ్డుకున్నారని ఆరోపించారు. తమ ప్రయాణాన్ని అక్రమంగా, చట్టవిరుద్ధంగా అడ్డుకున్నారంటూ, ఈ మేరకు ఆయన ముంబై పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ సీఈఓతో పాటు, తమను అడ్డుకున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన తన ఫిర్యాదులో కోరారు. తాను 37 ఏళ్లుగా ప్రపంచవ్యాప్తంగా ప్రయాణాలు చేస్తున్నానని, తాజాగా పాక్ తో ఉద్రిక్తతలపై ట్రంప్, అమెరికా సెనేటర్లతో కూడా ఫోన్ లో మాట్లాడానని, ఇప్పుడు టర్కీ వెళుతుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




# శ్రీ శ్రీ శ్రీ సద్గురు అల్లిపీర స్వాముల దర్గా ఉరుసు మహోత్సవం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 11** ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్ గ్రామంలో విశేష భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్న శ్రీ శ్రీ శ్రీ సద్గురు అల్లీపీర స్వాముల దర్గా ఊరుసు మహోత్సవం సందరరేగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదివారం ప్రత్యేకంగా దర్గాలో ప్రార్థనలు చేసి, స్వామివారి దర్గా పీఠాధిపతుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందరరేగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ "అల్లీపీర స్వామివారు ఓ తత్త్వవేత్త, సామాజిక మార్గదర్శి. ఆయన సందేశాలు మనసును మారుస్తాయి. సమాజాన్ని ఒక్కటిగా చేర్చే శక్తి ఈ దర్గాలో ఉంది. ఇలాంటి పుణ్యక్షేత్రాలను తరచూ సందర్శించడం ద్వారా మన ఆత్మకు శాంతి లభిస్తుంది. ప్రజలందరి మేలు కోసం స్వామివారి ఆశీస్సులు కోరాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎమ్మిగనూరు మునిసిపల్ చైర్మన్ డా. రఘు, వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, రాష్ట్ర మేధావుల పోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, జిల్లా చేనేత సంఘం అధ్యక్షులు ఎం.కె. శివ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఆదివారం సెలవు......?

**మంత్రాలయం మే11 పల్లె వెలుగు (ప్రతినిధి)** భారతదేశంలో ఆదివారం సెలవు రావటానికి నారాయణ్ మేఘాజీ లోఘాజీ కారణం. మొదట బ్రిటిష్ వారు భారతీయులతో వారం రోజులూ పనిచేయించు కొనేవారు. నారాయణ్ మేఘాజీ ఆదివారం సెలవు ఇవ్వాలని కోరితే బ్రిటిష్ వారు ఒప్పుకోలేదు. అప్పుడు నారాయణ్ మేఘాజీ 1881 నుండి 1889 వరకు పోరాటం చేస్తే బ్రిటిష్ వారు ఆదివారాన్ని సెలవుదినంగా ప్రకటించారు.



## మరణించిన ఎం ,పౌలు కుటుంబానికి అండగా ఉంటా

### గ్రామ టిడిపి యూనిట్ నాయకులు డబ్బా ఈరన్న




**నందవరం పల్లె వెలుగు మే 11** నందవరం మండలంలో కనకవీడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఎం, పౌలు అకస్మాత్తుగా గుండె వ్యాధితో మరణించారు నంద్యాలలో పెళ్లికి పోయి అక్కడే మరణించారు మరణించిన తర్వాత తెలుసుకొని కుటుంబానికి అండగా ఉంటానని టిడిపి యూనిట్ నాయకులు డబ్బా ఈరన్న అన్నారు

## డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి


## వరంగల్ 2 డిపో డి.యం శ్రీమతి వి. జ్యోత్స్న



**.ములుగు జిల్లా బ్యూరో: మే :12 ( పల్లె వెలుగు** ములుగు జిల్లా పరిధిలో సోమవారం (నేడు)జరిగే డయల్ యువర్ డి.యం. టి జి ఆర్ టి సి డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమం నేడే దిగ్విజయంం చేయాలని వరంగల్ 2 డిపో ఆర్టీసీ డిఎం శ్రీమతి వి. జ్యోత్స్న కోరారు సాయంత్రం 04:00 గంటల నుండి 05:00 గంట వరకు టి జి ఆర్ టి సి వరంగల్ 2 డిపో నందు డయల్ యువర్ ఆర్. టి. సి. డి.యం. కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని .ములుగు జిల్లా పరిధిలో ని ప్రయాణికులు 99592 26048 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యల ను టి జి ఆర్ టి సి, వరంగల్ 2 డిపో డీఎం కు సలహాలు సూచనలు సమస్యలను తెలియజేయవచ్చును. కావున ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనగలరని డిపో మేనేజర్ .శ్రీమతి వి. జ్యోత్స్న తెలియజేశారు

# వివాహ వేడుకలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ





**నందవరం, పల్లె వెలుగు మే 11** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల ఉపాధ్యక్షులు పలుదొడ్డి కోటేశ్వర కుమారుడు పి. గోపాల్ వివాహ మహోత్సవం మాచాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వివాహం అనే పవిత్ర బంధం జీవితానికి గొప్ప మలుపు అని పేర్కొంటూ, వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా, ఆనందంగా నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ శివారెడ్డి గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, పార్టీ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ %ఉ% నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్, జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె. శివ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వాల్మీకి బజారి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి గద్దం అంజి,కరే రాము,పట్టణ కార్యదర్శి గురువయ్య మాభాష,వాల్మీకి జయన్న,వాల్మీకి నరసరాజు,జహంగీర్,పెద్ద తిమ్మయ్య,సత్యన్న,ఎంపీటీసీ శివ,సర్పంచ్,కిష్టప్ప, గాలెన్న, ఇజ్కీలు,సతీష్,చిన్న రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని వధూవరులను అభినందించారు.





# మే 15 నుంచి వాట్సాప్‌లో రేషన్ కార్డు దరఖాస్తు: మంత్రి నాదెండ్ల

**రైస్ కార్డ్: సులభతర సేవలు ప్రారంభం**
**72,519 మంది రైస్ కార్డ్ సేవలు వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల వెల్లడి**
**జూన్‌లో స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ**

రాష్ట్రంలో పౌర సరఫరాల సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. నూతన రైస్ కార్డుల జారీతో పాటు ఇతర ఆరు రకాల అనుబంధ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ సేవలను ఇప్పటికే 72,519 మంది వినియోగించుకున్నారని, మే 15వ తేదీ నుంచి వాట్సాప్ గవర్నెన్స్ విధానం ద్వారా కూడా ఇంటి వద్ద నుంచే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ వివరాలను వెల్లడించారు. ఈ నెల 8వ తేదీ నుంచి నూతన రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, కుటుంబ సభ్యుల చేర్పులు, తొలగింపులు, కార్డుల సరెండర్ వంటి ఆరు రకాల సేవలు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందుబాటులోకి వచ్చాయని ఆయన వివరించారు. త్వరలో, అంటే మే 15 నుంచి, 9552300009 నంబర్‌కు వాట్సాప్ లో "%ఎవశ్రీశ్రీశీ%" అని సందేశం పంపడం ద్వారా కూడా ఈ సేవలను పొందవచ్చని మంత్రి తెలిపారు. అంతేకాకుండా, జూన్ మాసంలో అర్హులైన వారందరికీ ఉచితంగా స్మార్ట్ కార్డుల రూపంలో నూతన రైస్ కార్డులను అందజేయనున్నట్లు ప్రకటించారు. నూతన రైస్ కార్డుల జారీ ప్రక్రియలో జాప్యం గురించి వివరిస్తూ, "2024 ఎన్నికల నేపథ్యంలో గత ఏడాది మార్చిలో భారత ఎన్నికల సంఘం నూతన కార్డుల జారీని నిలిపివేయాలని ఆదేశించింది. ఆ తర్వాత, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు %జుఎఎష% నమోదు తప్పనిసరి చేయడంతో నూతన కార్డుల జారీకి కొంత ఆటంకం ఏర్పడింది. అయితే, ఇప్పటివరకు 95 శాతం %జుఎఎష% ప్రక్రియ పూర్తయినందున, ఇప్పుడు నూతన రైస్ కార్డుల జారీకి మార్గం సుగమమైంది" అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయని, వీటి ద్వారా సుమారు 4,24,59,028 మంది లబ్ధి పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లలు, 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు %జుఎఎష% నుంచి మినహాయింపు ఇవ్వడంతో దాదాపు 6,45,765 మందికి ఈ ప్రక్రియ అవసరం లేకపోయిందని అన్నారు. సంస్కరణల్లో భాగంగా, %జుఎఎష% పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డును అందజేస్తామని, ఈ కార్డులో కుటుంబ సభ్యులందరి వివరాలు పొందుపరచబడతాయని మంత్రి వివరించారు. ఒంటరిగా నివసిస్తున్న వారు, 50 ఏళ్లు పైబడి వివాహం కానివారు, భార్యాభర్తల నుంచి విడిపోయినవారు, అనాథాశ్రమాల్లో నివసించే వృద్ధులు కూడా నూతన రైస్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. మొట్టమొదటిసారిగా లింగమార్పిడి చేసుకున్న వారికి కూడా ఈ రైస్ కార్డు సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. దీంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పింఛను పొందుతున్న కళాకారులకు, కొండ ప్రాంతాల్లో నివసించే చెంచులు, యానాదులు వంటి 12 ఆదిమ గిరిజన తెగలకు (పీపీటీవై) చెందిన వారికి ప్రత్యేకంగా ఏఏవై (అంత్యోదయ అన్న యోజన) కార్డులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్డుల ద్వారా వారికి నెలకు 35 కిలోల బియ్యం అందజేయడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు.



# కాల్పుల విరమణ ఒప్పందం... తెరవెనుక అసలేం జరిగింది?



**పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన...**
**భారత్ ఆచితూచి స్పందన**
**తొలుత పాక్ నుంచే ప్రతిపాదన**
**అప్పటికే పాక్ లోని కీలక స్థావరాలపై భారత్ భీకర దాడులు**
**తీవ్ర ఒత్తిడిలో కాల్పుల విరమణ నిర?యం తీసుకున్న పాక్!**

దాయాది దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్న వేళ, ఎవరూ ఊహించని రీతిలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియాలో ట్రంప్ చేసిన పోస్టు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అప్పటివరకు, ఈ వ్యవహారంలో అమెరికా పెద్దగా జోక్యం చేసుకున్నట్టు కనిపించకపోవడమే ఈ ఆశ్చర్యానికి కారణం. ఈ నేపథ్యంలో, అసలేం జరిగిందన్నది భారత అధికారులు వెల్లడించారు. భారత్ ముమ్మరంగా దాడులు చేస్తున్న వేళ పాకిస్థాన్ నుంచి కాల్పుల విరమణ ప్రతిపాదన అందింది. శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘూయ్‌కు పాకిస్థాన్ డీజీఎంఓ మేజర్ జనరల్ కాషిఫ్ అబ్దుల్లా హాట్‌లైన్‌లో ఫోన్ చేశారు. ఈ సంభాషణలో కాషిఫ్ అబ్దుల్లా కాల్పుల విరమణ అంశాన్ని ప్రస్తావించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో జరిపిన సంభాషణను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ పరిణామం, కాల్పుల విరమణ ప్రతిపాదన పాక్ ఆర్మీ ఉన్నతాధికారుల నుండే వచ్చిందన్న దానికి స్పష్టమైన సూచన. అయితే, లెఫ్టినెంట్ జనరల్ ఘూయ్ ఈ విషయాన్ని తన పైఅధికారులకు తెలియజేసినప్పటికీ, పాక్ డీజీఎంఓతో చర్చలు జరపాల్సిందిగా ఆయనకు ఎటువంటి ఆదేశాలు రాలేదు. ఉదయం 10:50 గంటలకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నిర్వహించిన మీడియా సమావేశంలో కూడా పాకిస్థాన్ నుంచి వచ్చిన ఈ ప్రతిపాదన గురించి ఎటువంటి ప్రస్తావన చేయలేదు. ఆ సమావేశంలో, భారత వైమానిక దళం (ఐఏఎఫ్) పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై చేసిన దాడులు, వాటి వల్ల కలిగిన నష్టాలను మాత్రమే ఆయన వెల్లడించారు. ఆసక్తికరంగా, ఉదయం 11 గంటల ప్రాంతంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు ఫోన్ చేసిన సమయానికి ఐఏఎఫ్ దాడులను మరింత ఉద్ధృతం చేసింది. పాక్ వాయుసేనకు అత్యంత కీలకమైన నూర్ ఖాన్ ఎయిర్ బేస్ ను ధ్వంసం చేసింది. దాంతో పాక్ హడలి పోయింది. కీలక సైనిక, వైమానికి స్థావరాలను భారత్ లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుండడంతో తీవ్ర ఆందోళనకు గురైంది. ఈ దశలోనే పాక్ నుంచి కాల్పుల విరమణ ప్రతిపాదన భారత్ కు అందింది. ఇక అమెరికా విదేశాంగ మంత్రితో సంభాషణ అనంతరం జైశంకర్ ఎక్స్ (ట్విట్టర్) లో చేసిన పోస్టును బట్టి, "భారత్ వైఖరి ఎప్పుడూ ఆచితూచి, బాధ్యతాయుతంగానే ఉంటుంది, ఇప్పుడూ అదే విధంగా ఉంది" అని రూబియోకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఉద్రిక్తతలు తక్షణమే తగ్గించాలని రూబియో పట్టుబట్టినప్పటికీ, అప్పటి పరిస్థితులను బట్టి ఆ ప్రతిపాదనకు జైశంకర్ ప్రాధాన్యత ఇవ్వలేదని అర్థమవుతోంది. అదే సమయంలో... ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు జనరల్ ఉపేంద్ర ద్వివేది, అడ్మిరల్ దినేష్ త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, ఐబీ, రా చీఫ్‌లు తపన్ దేకా, రవి సిన్హా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారంతా, భారత్ ప్రస్తుతం పైచేయి సాధించిందని, ఈ ఆధిక్యతను మరింత పటిష్టం చేసుకోవాలనే ఏకాభిప్రాయానికి వచ్చారు. పాకిస్థానే స్వయంగా కాల్పుల విరమణకు ముందుకు రావడం కూడా భారత్ ఆధిక్యతను సూచిస్తోందని వారు విశ్లేషించుకున్నట్లు తెలిసింది. బలగాల అధిక మనోస్థైర్యం, తగినంత ఆయుధ సంపత్తి, ఆర్థికంగా మెరుగైన స్థితి, అంతర్జాతీయ సానుభూతి, హిందూ మహాసముద్రంలో భారత నౌకాదళం 'బ్లూ వాటర్' సామర్థ్యం వంటి అంశాలు భారత్‌కు అనుకూలంగా ఉన్నాయని సమావేశంలో అంచనా వేశారు. ఇలాంటి పరిస్థితుల నడుమ, కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం అనేకమందిని ఆశ్చర్యానికి గురిచేసింది. దీనిపై అంతర్జాతీయంగా మరో వాదన ప్రచారంలో ఉంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ శుక్రవారం నాడు ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పాకిస్థాన్ ప్రమాదకరంగా ఉద్రిక్తతలను పెంచే ప్రణాళికలపై (బహుశా అణ్వాయుధాల ప్రయోగం కావచ్చు) అమెరికా నిఘా సమాచారాన్ని పంచుకున్నారని, దీనివల్లే భారత్ వెనక్కి తగ్గిందని రక్షణ వర్గాలను ఉటంకిస్తూ సీఎన్ఎన్ వార్తా సంస్థ పేర్కొంది. అయితే, ఈ వివరణ కూడా పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా లేదని కొందరు భావిస్తున్నారు. ఎందుకంటే, పాకిస్థాన్ తన అణ్వాయుధాలను ప్రయోగించడానికి వెనుకాడబోమని గతంలో అనేకసార్లు బహిరంగంగానే ప్రకటించింది. అంతేకాకుండా, వాన్స్ సలహా ఇచ్చిన 24 గంటల తర్వాత కూడా భారత్ దాడులతో ఒత్తిడి పెంచుతూనే వచ్చింది. అయినప్పటికీ పాక్ ఆత్మరక్షణ ధోరణిలోనే ఉండిపోయింది తప్పితే, తెగించి దాడులు చేయలేకపోయింది. దానికితోడు, శనివారం నాడు పాకిస్థాన్ తన అణ్వాయుధాలను పర్యవేక్షించే నేషనల్ కమాండ్ అథారిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆ తర్వాత రద్దు చేసుకోవడాన్ని భారత్ పరోక్షంగా ఎగతాళి చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. గమనించాల్సిన విషయం ఏమిటంటే... ఈ కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో, రేపు (మే 12) భారత్-పాక్ మధ్య హాట్ లైన్ లో డీజీఎంఓల స్థాయిలో జరగనున్న చర్చల అనంతరం భారత ప్రభుత్వ పెద్దల నుంచి ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# ట్రాక్టర్ తో వస్తున్న వరి గడ్డి దగ్ధం...



**పల్లె వెలుగు గడివేముల..** నంద్యాల జిల్లా మండలం పెసర వాయి గ్రామములో ట్రాక్టర్ వరిగడ్డి లోటుతో వస్తున్న సమయంలో గ్రామంలో చర్చి సమీపన గ్రామానికి చెందిన పెసల జమ్ములు తండ్రి శ్రీనివాసులు అనే రైతు గడ్డి తీసుకు వస్తుండగా విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ ఉండడం వలన షార్ట్ ( కరెంటు)సర్క్యూట్ వల్ల గడ్డి కాలిపోవడం జరిగినది. గ్రామంలో కరెంటు తీగలు కిందకు ఉండడం వలన ఈ ప్రమాదం సంబంధించిన ఇంత నష్టం వాటిలిందని రైతు తెలిపారు, ఈ ప్రమాదంలో రైతుకు సంబంధించిన వరకు నష్టం వాటిల్లిందని ఓపోయారు, ఎలాగైనా ప్రభుత్వ అధికారులు తమకు న్యాయం చేయవలసిందిగా రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు పట్టణ సీఐ యుగంధర్




**ఆళ్లగడ్డ ప్రతినిధిమే 11 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పికె ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణసిఐ యుగంధర్ మరియు ఆళ్లగడ్డ పట్టణఎస్ఐ జయప్ప ఆకస్మికంగా బస్టాండు, పార్సిల్ సర్వీస్ సెంటర్లు విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా సీఐ యుగంధర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో విస్తృతంగా తనిఖీలు చేశామని అపరచు అనుమానం వస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా అలాగే బస్టాండ్ లో ప్రయాణికులు కూడా బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తమ విలువైన వస్తువులు గమనించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు పట్టణంలో పోలీసులు ప్రతిదీ గమనిస్తూ ఉంటారని ఏ సమాచారం తెలిసిన తమకు తెలిపాలని సీఐ యుగేందర్ బాబు తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు





**ములుగు జిల్లా బ్యూరో: మే 12( పల్లె వెలుగు )** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలోని శ్రీరాముల మధునయ్య-పోశమ్మ వాళ్ళ కూతురు శ్రావణి వెడ్స్ రాకేష్ గారి వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు వీరి వెంట ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ బాబు తుమ్మ మల్లారెడ్డి ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ దుర్గం రమణయ్య తాడూరి రఘు ఏటూరునాగారం పట్టణ అధ్యక్షులు ఖాజాపాషా గండపల్లి నర్సియ్య పూజారి కిషోర్ మఠం వెంకటేష్ తడాకాల జగన్ ఏటూరునాగారం %దీ=ా% పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి జాడి భోజరావు కుమ్మరి చంద్రబాబు కాళ్ళ రామకృష? కావిరి చిన్నికృష? శ్రీరామ్ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య యూత్ అధ్యక్షులు అశోక్ దుర్గం రాజేష్ (చింతగూడెం) %ంఎ% సెల్ మండల అధ్యక్షులు మావూరి గారి వెంకటయ్య చింతగూడెం మాజీ సర్పంచ్ దుర్గంనారాయణ బుట్టాయిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు సునారికాని సుధాకర్ జనగాం రవీందర్ లక్ష్మిపత్తి కావిరి నర్సింహారావు తిప్పనపల్లి లక్ష్మణ్ దుర్గం రాజుకుమార్ కావిరి అంజన్ రావు మరియు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం: జిల్లా కలెక్టర్ కలెక్టర్

**గార్లదిన్న అనంతపురం జిల్లా మే 11నంది తెలుగు దినపత్రిక ప్రతినిధి** ఈనెల 12వ తేదీన గార్లదిన్నెలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదివారం తెలిపారు. గార్లదిన్నెలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com